
# వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు
మంగళవారం 16, ఆగష్టు 2022 | 16 పేజీలు




స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల వేళ మువ్వన్నెల జెండా మురిసింది. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 75వ స్వాతంత్ర్య వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. జాతీయ నాయకుల వేషధారణలతో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆయా చోట్ల జరిగిన కార్యక్రమాల్లో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, కలెక్టర్‌లు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ముందుగా మంత్రులు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయా విభాగాల్లో ప్రతిభ కనబరిచిన అధికారులకు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమర యోధుల స్ఫూర్తిని కొనసాగిస్తూ వారి ఆశయ బాటల్లో పయనించాలని తెలిపారు.

వివరాలు లోపలి పేజీల్లో

# మురిసిన మువ్వన్నెల జెండా



- ఘనంగా స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు
- పాల్గొన్న మంత్రులు ఎర్రబెల్లి, సత్యవతి రాథోడ్
- ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు అవార్డుల అందజేత



2 లో..

## మన రాష్ట్రం దేశానికే ఆదర్శం..!

- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి దయాకర్‌రావు






# బండి సంజయ్ పాదయాత్రలో ఉద్రిక్తత

**-పోలీసుల రంగ ప్రవేశంతో సద్దుమణిగిన గొడవ**

**- కార్యకర్తలకు తీవ్రగాయాలు**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:

స్వాతంత్ర్య దినోత్సవం వేళ ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. ఆదివారం రాత్రి బీజేపీకి చెందిన గద్దెను గుర్తుతెలియని వ్యక్తులు కూల్చివేయడంతో మొదలైన గొడవ ఉద్రిక్తత పరిస్థితులకు దారితీసింది. జనగామ జిల్లాలో టీఆర్ఎస్, బీజేపీ నేతల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో బీజేపీ నేతలపై టీఆర్ఎస్ కార్యకర్తలు రాళ్లు విసిరారు. దీంతో ఉద్రిక్తత నెలకొంది. వివరాల ప్రకారం.. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండిసంజయ్ పాదయాత్రలో భాగంగా ఉద్రిక్తత చోటుచేసుకుంది. బీజేపీ



2 లో..













# మన రాష్ట్రం దేశానికే ఆదర్శం..!

## రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లాకేంద్రంలోని ధర్మకంచ మినీస్టేడియంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సోమవారం జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యేముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్యలతో కలిసి మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ భారతదేశ 76వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లాప్రజలకు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, తెలంగాణ ఉద్యమకారులకు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియచేశారు. స్వాతంత్ర్యం పొంది 75వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం స్వతంత్ర భారత వజ్రోత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని సీఎం కేసీఆర్ యావత్ ప్రజలను స్వాతంత్ర పోరాట యోధులను స్మరిస్తూ వారి స్ఫూర్తితో ప్రగతి ప్రయాణం కొనసాగించాలని నిర్ణయించారన్నారు. ఇందులో భాగంగానే పదిహేను రోజులపాటు భారత వజ్రోత్సవాల పేరుతో వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. కొట్లాడి సాధించిన తెలంగాణకు ఉద్యమనాయకుడే సీఎం కావడంతో అనతికాలంలోనే అనేక రంగాల్లో మన రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. బంగారు తెలంగాణ లక్ష్యసాధనలో గత ఎనిమిదేళ్లుగా అన్ని వర్గాల అభ్యున్నతి కోసం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలుపుతున్నాయన్నారు. తెలంగాణ రాకముందు జనగామ జిల్లా కరువు ప్రాంతంగా ఉండేదని, తెలంగాణ వచ్చిన తరువాత సీఎం కృషితో చెరువులను బాగుచేసుకుని దేవాదుల కాలువల ద్వారా చెరువులను నింపిన మహనీయుడు కేసీఆర్ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో జనగామ జిల్లాలో 77వేల 262ఎకరాల వరకు సాగునీరు అందేది, తెలంగాణ వచ్చాక 3లక్షల 61వేల 493ఎకరాలు సాగునీరు అందిస్తు వ్యవసాయాన్ని పండుగల చేసుకుంటున్నామన్నారు. జిల్లాలో 62రైతువేదికలను 13కోట్ల 64లక్షల రూపాయలతో పూర్తిచేయడం జరిగిందన్నారు. అలాగే జిల్లాలో పంటల పెట్టుబడి సహాయం కింద 2018వానాకాలం నుంచి 2022 వానాకాలం వరకు 1లక్ష 68వేల 447మంది రైతులకు 15వందల 60కోట్ల 85లక్షల రూపాయలు రైతుల ఖాతాలో జమచేశామన్నారు. జిల్లాలో రైతుబీమాను కూడా 1వెయ్యి 977మంది రైతులకు భీమా ద్వారా 98కోట్ల 85వేల రూపాయలను మరణించిన రైతు కుటుంబాలకు అందించామన్నారు. జిల్లాలో 965చెరువులు కింద 51వేల 243ఎకరాల ఆయకట్టు ఉందని, దేవాదుల ప్రాజెక్టులోని 9ప్యాకేజీల పనులను 2వేల 865కోట్ల 38లక్షలతో పూర్తిచేసి 3లక్షల 59వేల 144ఎకరాల ఆయకట్టును అందుబాటులోకి తెచ్చామన్నారు. ఇందులో జనగామ జిల్లాలోని 2లక్షల 94వేల 831ఎకరాలు సాగులోకి తెచ్చామని వివరించారు. అలాగే జనగామ జిల్లాలో 18చెక్‌డ్యాంలు, 63కోట్ల 21లక్షల రూపాయలతో మంజూరు చేయబడి పనులు పురోగతిలో ఉన్నాయని, వీటిద్వారా 5వేల 712ఎకరాల విస్తీర్ణం సాగులోకి వస్తుందన్నారు. అదేవిధంగా మిషన్ భగీరథ పథకం ద్వారా శుద్ధిచేసిన గోదావరి జలాలను అందిస్తున్నామని, జిల్లాలోని మొత్తం 611ఆవాసాలకు రెండుసెగ్మెంట్ల ద్వారా 840కోట్ల రూపాయలు ఖర్చుచేసి 1వెయ్యి 284కిలోమీటర్ల పైపులైన్ ద్వారా ప్రతీ ఇంటికి నల్లాల ద్వారా విజయవంతంగా నీటిని సరఫరా చేస్తున్నామన్నారు. వైద్య ఆరోగ్యశాఖకు జనగామ జిల్లాలో వైద్యకళాశాల ఏర్పాటు వైద్యరంగంలో మరో కీలకముందడుగుగా జిల్లాప్రజలు భావిస్తున్నారని, ప్రభుత్వం కళ్యాశాల నిర్మాణం, ఇతర పనులకు రూ.190కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో గ్రామీణాభివృద్ధి, బ్యాంక్ లింకేజీలు, స్త్రీనిధి రుణాలు, సెర్ఫ్‌ద్వారా రుణాలు, మహిళా స్వయం సహాయక సంఘాలకు రుణాలు ప్రభుత్వం ఇవ్వడం జరిగిందన్నారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా ఓడిఎఫ్ ప్లస్‌స్థాయిని సాధించే దిశగా 2.30కోట్లతో 20కెఎల్‌డి సామర్థ్యంగల మానవ మలవ్యర్థాల శుద్ధికేంద్రాన్ని చంపక్‌హిల్స్ వద్ద నిర్మించడంజరిగిందన్నారు. అలాగే మోడల్ మార్కెట్ నిర్మాణానికి రూ.6.50కోట్లతో పనులు జరుగుతున్నాయన్నారు. తెలంగాణకు హరితహారంను ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతుందన్నారు. 2022-23సంవత్సరానికి జిల్లాలో 31లక్షల మొక్కలు లక్ష్యంగా కాగా, 21లక్షల మొక్కలు నాటామన్నారు. అలాగే రైతుకళ్లాల ఏర్పాటు, క్రీడాప్రాంగణాలు ఏర్పాటుచేసినట్లు ఆసరాపెన్షన్లు జిల్లాలో ప్రతినెల అర్హులైన వారికి రూ.15.36కోట్లు పంపిణీ చేస్తున్నామన్నారు. పశుసంవర్ధకశాఖలో కులవృత్తులను ప్రోత్సహించి వారి అభివృద్ధికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. మత్స్యశాఖలో చేపల పెంపకాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. దళితబంధు దేశంలోనే వినూత్న విశేషపథకం అని, జిల్లాలో దళిత బంధు పథకం కింద 185యూనిట్లకు 18.50కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకం కింద ప్రభుత్వం 2021-22సంవత్సరానికి గాను 4138మంది అర్హులైన వారికి రూ.41కోట్ల 42లక్షల 80వేలు అందచేయడం జరిగిందన్నారు. జిల్లాలోని 98సంక్షేమ హాస్టల్స్‌తోపాటు 488పాఠశాలల్లోని విద్యార్థులకు ప్రతినెలా సుమారు 239మెట్రిక్ టన్నుల నాణ్యమైన సన్నరకం బియ్యం సరఫరా చేసి నిరుపేద విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. 2021-22యాసంగి పంట కాలానికి 111ఐకేపీ, 88పీఏసీఎస్ ద్వారా మొత్తం 199కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి 47వేల 67మంది రైతుల నుంచి 1లక్షా 56వేల 179మెట్రిక్ టన్నుల వరిధాన్యం కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసి 306కోట్ల రూపాయలు రైతులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమచేయడం జరిగిందన్నారు. మన ఊరు మనబడి ప్రత్యేక కార్యక్రమాల ద్వారా వంద ప్రాథమిక 19ప్రాథమికోన్నత పాఠశాలలు, 57ఉన్నత పాఠశాలలకు 38కోట్ల రూపాయల వ్యయంతో వివిధ సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. జిల్లాలోని వివిధ శాఖల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు సత్వరమే అందిస్తున్నామని ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకవెళ్లి విజయవంతం చేయడానికి కృషిచేస్తున్న జిల్లా కలెక్టర్, అధికారులకు, సిబ్బందికి, ప్రజాప్రతినిధులకు అభినందనలు తెలియచేశారు. అలాగే శాంతి భద్రతలను పరిరక్షించడంలో నిరంతరం నిమగ్నమైన పోలీస్ అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలియచేశారు.

## బండి సంజయ్ పాదయాత్రలో ఉద్రిక్తత..!

(మొదటి పేజీ తరువాయి..)

రాష్ట్ర అధ్యక్షుడు బండిసంజయ్ ప్రజాసంగ్రామ యాత్రలో భాగంగా సోమవారం దేవరుప్పుల మండలకేంద్రంలో మాట్లాడుతుండగా రాళ్ళు, కర్రలుపైకి లేచాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాలు ఇచ్చిందా అని బండి సంజయ్ ప్రశ్నించారు. మీపార్టీ కూడా ఇవ్వలేదుకదా అని టీఆర్ఎస్ కార్యకర్తలు ప్రశ్నిస్తూ బీజేపీ డౌన్ డౌన అంటూ నినాదాలు చేయడంతో బీజేపీ కార్యకర్తలు టీఆర్ఎస్ డౌన్‌డౌన్ అంటూ ఇరుపార్టీల మధ్యతోపులాట జరిగింది. పాదయాత్ర సందర్భంగా దేవరుప్పుల టీఆర్ఎస్ నాయకులు బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈసందర్భంగా ఇరుపార్టీల కార్యకర్తలు, నేతలు రాళ్ళు, కర్రలతో దాడులకు దిగడంతో అరగంటపాటు మూడుచోట్ల రెండుపార్టీలు నినాదాలు చేసుకుంటు దాడులకు దిగడంతో దాడులలో బీజేపీ కార్యకర్తల తలలకు గాయాలు కాగా ఆంబులెన్స్‌లో వారిని జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

**-వరంగల్‌సీపీపై బండిసంజయ్ తీవ్ర ఆగ్రహం..:**

విధులు నిర్వహించడం చేతకాకుంటే ఇంట్లో కూర్చోవాలని వరంగల్ సీపీ తరుణ్‌జోషిపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండిసంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. జనగామ జిల్లా దేవరుప్పుల మండలకేంద్రంలో బీజేపీ కార్యకర్తలపై జరిగిన దాడి గురించి డీజీపీ మహేందర్‌రెడ్డికి



బండిసంజయ్ ఫోన్‌చేసి మాట్లాడారు. ముందుగా అన్ని అనుమతులు తీసుకుని యాత్రకు బయల్దేరినా కనీసం భద్రత కల్పించకుంటే పోలీసులు ఏం విధులు నిర్వహిస్తున్నట్లు అని ప్రశ్నించారు. పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా మారారని ఆరోపించారు. టీఆర్ఎస్‌పార్టీ కార్యకర్తలు చేసిన దాడుల్లో బీజేపీ కార్యకర్తలు చేసిన దాడుల్లో బీజేపీ కార్యకర్తల తలలు పగిలిపోయాయని ఆందోళన వ్యక్తంచేశారు. దాడిచేసిన వారిని వదిలి బీజేపీ కార్యకర్తలపైనే పోలీసులు లాఠీచార్జికి దిగారంటూ మండిపడ్డారు. పదినిముషాల్లో పరిస్థితిని అదుపులోకి తీసుకవచ్చి తమ యాత్రకు విఘాతం కలగకుండా చూడాలని లేనిపక్షంలో తామేంటో చూపిస్తామని చెప్పారు. పోలీసుల వైఖరికి నిరసనగా తనకు కల్పించిన భద్రతా సిబ్బందిని తిరస్కరించారు. తన భద్రతను పార్టీ కార్యకర్తలే చూసుకుంటారంటూ భద్రతను స్వీకరించడానికి నిరాకరించారు.

## జక్కలొద్ది గుడిసెలలో జాతీయ జెండా వేడుకలు

**మామునూర్, ఆగష్టు 15, ప్రభాతవార్త**

ఖిలావరంగల్ మండలం జక్కలొద్ది గుడిసెలలో రంగశాయిపేట ఏరియా సీపీఎం పార్టీ కార్యదర్శి ఎం. సాగర్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా మొట్టమొదటి జాతీయ త్రివర్ణ పతాకాన్నిఆవిష్కరించారు. అనంతరం జాతీయ జెండాకు వందనం చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచి సీపీఐ(ఎం) పార్టీ ఆగస్టు 15వ వేడుకలు అధికారికంగా జరుపుకోవాలని సీపీఐ (ఎం) నిర్ణయించుకోవడం విశేషం అన్నారు. జెండా ఆవిష్కరణ చేసి సమరయోధుల త్యాగాలను కొనియాడారు. వారి వారసత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన దేశానికి స్వాతంత్రం వచ్చిందని చెప్పారు. కులం మతం బేధం లేకుండా ఒక్కరికీ ఒక్కరు కలిసి ఉంటూ సమాజంలో బ్రతకాలని గుడిసె వాసులందరం కలిసి మెలసి బ్రతుకుదాం అని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జకనకలొద్ది భూ పోరాటం కార్యదర్శి గణేపాక ఓదెలు, డీవైఎఫ్ఐ ఉపాధ్యక్షులు రామసందీప్, చందు ప్రజా సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయు సుందరయ్య ఆటో స్టాండ్ ప్రారంభం

**మామునూర్, ఆగష్టు 15, ప్రభాతవార్త**

వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం జక్కలొద్దిలో 100 రోజులుగా గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న వారిలో 200 మంది ఆటో నడుపుకునే కార్మికులు ఉన్నారు. వీళ్లందరూ రోజువారిగా ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవారు. కాబట్టి వీరి పరిస్థితుల దృష్ట్యా జక్కలొద్ది నుంచి నాయుడు పెట్రోల్ పంప్ వరకు నూతన సీఐటీయు సుందరయ్య ఆటో స్టాండ్ ప్రారంభోత్సవానికి సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రంగసాయిపేట ఏరియా కార్యదర్శి మాలోతు సాగర్ ముఖనయ అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం సాగర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగాలు లేక చాలామంది యువకులు చదువుకొని నిరుదోనయగులుగా ఉన్నారని కనీసం ప్రైవేట్ కంపెనీలో అయినా ఉద్యోగం చేయాలంటే వరంగల్ జిల్లాలో ఒక కంపెనీ కూడా లేదన్న ఆజన్ మిల్స్ కంపెనీ కూడా మూతపడేసారు ఎటు దిక్కులక ఆటో నడుపుకుంటూ కుటుంబాలకు చేదోడు వాదోడుగా యువకులు ఉంటున్నారన్నారు. ఈ కార్యక్రమంల జక్కలొద్ది కార్యదర్శి గనేపాక ఓదెలు, ఏరియా కమిటీ కభ్యులు లక్క రమేష్ రామ సందీప్, చందు ఆటో యూనియన్ అధ్యక్షులు మొగుళ్ల అనిల్, ఉపాధ్యక్షులు బాబురావు, కోశాధికారి చాగంటి ప్రభాకర్, కమిటీ సభ్యులు ప్రజా సంఘ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరణ

**వరంగల్, ఆగష్టు 15, ప్రభాతవార్త**

75 స్వతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవాల్లో భాగంగా హంటర్‌రోడ్ 12 మోరీలు వద్ద తెలంగాణ ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు జరుపుల వీరస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయజెండా పండగకు స్థానిక కార్పొరేటర్ గందె కల్పనా నవీన్‌పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు మేరకు రాష్టం మొత్తం అన్ని వర్గాల వారు వజ్రోత్సవాలు నిర్వహించడం గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొలిపాక శ్రీనాథ్, బర్మ స్వామి బోయిని రవి, బగల్‌కళ్యాణ్, యూనియన్ నాయకులు కుడికాల సురేష్, కే.నరేందర్, ఎం.రాజు, వి.శ్రీను, మండల నరేష్, కే.అశోక్, జి.రమేష్, కే.శ్రీను, ఎండీ హుస్సేన్ ఎన్. రామకృష్ణ, ఎం. ఐలయ్య స్వామి ఎండీ ముజీబ్ ఎం. కిరన్ సుధాకర్, జి.దయాకర్, ఎం. ప్రవీణ్ రజినీకాంత్, అఖిల్, సూర్య బాబు, డాన్ శ్రీను, సదానందం, సోమేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

**మామునూర్, ఆగష్టు 15, ప్రభాతవార్త**

భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం (బీఎన్‌ఆర్‌కేఎస్) ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను బీఎన్‌ఆర్‌కేఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి జేరిపోతుల భిక్షపతి ఆధ్వర్యంలోకాజీపేటలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంద్ర ఏసోబు ఉపాధ్యక్షులు తోటకూరి ప్రధాన కార్యదర్శి చిలుకరూరి కనక్య, కందుకూరి అంజన్న మంద సుమన్ రాజయ్య కుమారస్వామి బాబు రవి, సుగుణాకర్, సాంబరాజు పాల్గొన్నారు.

గ్రేటర్ వరంగల్ 43వ డివిజన్ 75వ స్వాతంత్ర్య వేడుకలను స్థానిక కార్పొరేటర్ ఈదురు అరుణ విక్టర్ ఆధ్వర్యంలో మామునూర్ తిమ్మాపూర్ బెస్తం చెరువు గణేష్ నగర్ నక్కలపల్లి ప్లాటినం బాప్టిస్ట్‌చర్చి, కాలనీలలో స్థానిక కార్పొరేటర్ జెండా ఆవిష్కరణ చేసి స్వాతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అక్కపల్లి స్పందన్ గౌడ్, కార్యదర్శి నోముల హనుమాన్ రెడ్డి, ఇల్లందుల రవి, పీఏసీఎస్ డైరెక్టర్ షణ్ముఖ రెడ్డి, డివిజన్ యూత్ అధ్యక్షుడు జన్ను భరత్ మాజీ సర్పంచ్‌లు మాచర్ల కుమారస్వామి, పోషాల సదానందం, మైనార్టీ అధ్యక్షులు ఎండీ జాఫర్ ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్స్ ఆయాలు ఆర్పీలు మున్సిపల్ జవాన్లు, కృష్ణ కిరణ్ మున్సిపల్ సిబ్బంది గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తెరాస నాయకుడు మురళికి మాతృవియోగం



**గార్ల, ఆగష్టు15 ప్రభాతవార్త:**
టిఆర్ఎస్‌పార్టి మండల నాయకులు సీతంపేట గ్రామానికి చెందిన బుడిగ మురళి తల్లి బుడిగ సుగుణమ్మ(65) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతు సోమవారం మరణించారు. సుగుణమ్మకు భర్త, ముగ్గురు కుమారులు ఉన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాపరిషత్ చైర్మన్ కోరం కనకయ్య పార్థివదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపి మనోధైర్యం అందించారు. ఎంపిపి మూడ్ శివాజిచౌహన్, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, పార్థివదేహంపై పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈకార్యక్రమంలో జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మి, రైతుసమన్వయ సమితి మండల కన్వీనర్ గుండా వెంకటరెడ్డి, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ భూక్య నాగేశ్వరరావు, టిఆర్ఎస్వి నియోజకవర్గ జనరల్ సెక్రటరి యాకూబ్‌పాష, నాయకులు కోరం సురేందర్, బాణోత్ బద్రు, మొకాళ్ళ పోషాలు, గడ్డంమధురెడ్డి,బాణోత్ రవి, భూక్య చందర్‌సింగ్ రాథోడ్, రావూరి సతీష్, తదితరులు ఆయన వెంట ఉన్నారు.

## భార్య కాపురానికి రాలేదని భర్త ఆత్మహత్య

**కేసముద్రం, ఆగస్టు 15, ప్రభాతవార్త:**



భార్య కాపురానికి రాలేదని మనస్తాపం చెందిన భర్త ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన కేసముద్రం స్టేషన్ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. ఎస్సై తిరుపతి కథనం ప్రకారం పెద్ద కొరుపోలు గ్రామానికి చెందిన రాజు (32) కేసముద్రం స్టేషన్లోని తన బావ బాలక్రిష్ణ టైర్ పంచర్ షాపులో పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో రాజు భార్య నిఖిత నెల రోజుల క్రితం పుట్టింటికి వెళ్లి తిరిగిరాకపోవడంతో మనస్తాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి తన బావ షాపులో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## ఉత్తమ సేవలకు ప్రశంసాపత్రం అందుకున్న ట్రాఫిక్ ఎస్సై డేవిడ్

**పోచమ్మమైదానం, ఆగష్టు 15, ప్రభాతవార్త**
వరంగల్ ట్రాఫిక్ పోలీస్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సిలువేరు డేవిడ్‌కు 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్తమ సేవలు అందించినందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపుగా ప్రశంసా పత్రాన్ని వరంగల్ పోలీస్ కమీషనర్ డాక్టర్ తరుణ్ జోషి ఐపీఎస్, ప్రభుత్వ చీఫ్ విప్, పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు చేతుల మీదుగా ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై డేవిడ్ మాట్లాడుతూ1982 లో పోలీస్ విధుల్లోకి చేరానని, గత 40 సంవత్సరాలుగా లాండ్ ఆర్డర్‌తో పాటు పలు పోలీస్ శాఖలలో కొనసాగుతూ వృత్తి దైవంగా భావిస్తు ప్రస్తుతం ట్రాఫిక్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న తనకు 5 ప్రశంసా పత్రాలు రావడం చాలా సంతోషకరమని ముఖ్యంగా పోలీస్ కమీషనర్ డాక్టర్ తరుణ్ జోషి కలెక్టర్ చేతుల మీదుగా అందుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని ఆయన తెలిపారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి పోలీస్ ఉన్నతాధికారులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి పోలీస్ ఉన్నతాధికారులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ట్రాఫిక్ ఏసీపీ మదుసూదన్, ఇన్స్పెక్టర్ బాబులాల్ డేవిడ్‌కు అభినందనలు తెలియజేశారు.



## ఉత్తమ సేవలు అందించిన వారికి సత్కారం





**నర్సంపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త**
75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని డివిజన్‌లో పలువురికి సత్కారంతంతో పాటు అవార్డులను ప్రధానం చేశారు. ఇందులో భాగంగా అంగన్‌వాడి టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న నల్లాభారతిని కలెక్టర్ గోపి ఆధ్వర్యంలో ప్రశంస పత్రాన్ని అందించి సత్కరించారు. ఆర్టీసి నర్సంపేట డిపో మేనేజర్ కే.బాబునాయక్ అవార్డు అందుకున్నారు. వారితో పాటు డిపో డ్రైవర్ బానోతు హరిసింగ్, మెకానిక్ దేవరకొండ రవికుమార్, కండక్టర్ సూరం మహేందర్‌రెడ్డికి ఎండి సజన్నజర్ సూచనలతో కలెక్టర్ గోపి అవార్డు ప్రధానం చేశారు. ఈ అవార్డులు అందుకోవడం పట్ల తోటి ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. మాతృభూమి చారిటబుల్ ట్రస్ట్ సంజీవని ఆశ్రమం సేవలను గుర్తించి ఆశ్రమ చైర్మన్ డా.మోహన్‌రావు, వినోదలకు కలెక్టర్, జడి ప్చైర్ పర్సన్ గండ్రజ్యోతి ప్రత్యేక అతిథి ప్రభుత్వ సలహాదారుడు జీఆర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందించడం జరిగింది. 2006లె స్థాపించబడిన మాతృభూబి చారిటబుల్ ట్రస్ట్ సంజీవని ఇప్పటి వరకు 250మంది విద్యార్థులకు చేయూతను అందిస్తూ అనేక అవార్డులు అందుకోవడం జరిగింది. సిఐ పులి రమేష్‌కు ఉత్తమ సిఐగా ఎంపిక కాగా కలెక్టర్ చేతుల ప్రశంస పత్రాన్ని అందించి సత్కరించారు.

## అంగరంగ వైభవంగా త్రివర్ణ పతాక వేడుకలు

**సంగెం, ఆగష్టు 15, ప్రభాతవార్త**
సంగెం మండలంలోని 75వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయితీల్లోను ఆయా గ్రామ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో త్రివర్ణ పతాక వేడుకలను, అంగరంగ వైభవోపేతంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో, తహశీల్దార్ కార్యాలయంలో, పోలీస్టేషన్‌లో, వైద్య శాఖ కార్యాలయంలో, వ్యవసాయ శాఖ కార్యాలయంలోను, జెండా ఎగురవేయగా మండల పరిషత్‌కార్యాలయంలోనూ ఎంపీపీ కందకట్ల కళావతి త్రివర్ణపతాకాన్ని ఎగరవేసి, స్వతంత్ర సాహసత్రివర్ణోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజేంద్రనాథ్, ఎస్సై దేవేందర్, వైస్‌ఎంపీపీ బుక్క మల్లయ్య, ఎంపీడీఓ మల్లేశం, స్థానిక సర్పంచ్, గుండేటి బాబు, మండల రైతు సమితి అధ్యక్షులు, కే.నరహరి, వరంగల్ జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు రంగరాజు నర్సింహస్వామి, వ్యవసాయ అధికారి చాట్ల యాకయ్య, ఎంపీటీసీలు, ఎం మల్లయ్య బాలకృష్ణ దుర్గారావు, కట్ల సుమలత, నరేష్, మన్సూర్ అలీ, పీఏసీఎస్ చైర్మన్ కుమారస్వామి నాయకులు అప్పెనాగార్జున శర్మ, ఎం.మోహన్, ఎం. కోటేశ్వర్, కే.సదయ్య గౌడ్, తీగరాజుపల్లి గవిచర్ల, సోమ్లాతండా, రామచంద్రాపురం, కుంటపల్లి తిమ్మాపురం, మొండ్రాయి, సర్పంచ్‌లు, కరజుగుత్త రమాగోపాల్, దొనికెన రమాశ్రీనివాస్, గుగులోతుమంగ్యానాయక్, కావటి వెంకటయ్య, గూడ కుమారస్వామి,గన్ను శారద సంపత్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, గనంగా త్రివర్ణ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకల్లో అంగన్వాడీ టీచర్లు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఆశార్కర్లు, ఉపసర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## పెంకుటిల్లు దగ్ధం



**గూడూరు, ఆగష్టు 15, ప్రభాతవార్త**
బొల్లెపెల్లి ఎస్టీ కాలనీలో చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంలో ఓ గిరిజన మహిళకు చెందిన పెంకుటిల్లు దగ్ధమైన సంఘటన సోమవారం జరిగింది. విద్యుత్ షాక్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం సంభవించినట్లు కాలనీ వాసులు తెలిపారు. వితంతు మహిళ వాసం దర్గమ్మ శనివారం ఎప్పటిలాగే పొలం పనులకు వెళ్లగా ఆమె కుమారుడు పాఠశాలకు వెళ్లాడని, ఇంట్లో ఎవరులేని సమయంలో ఈ అగ్నిప్రమాదం సంభవించి ఇంట్లోనుండి మంటలు లేచాయని, చుట్టుపక్కల పొలాల్లో పని చేసుకుంటున్నవారు చూసి పరిగెత్తుకొని వచ్చి మంటలను చల్లార్చే ప్రయత్నం చేసినప్పటికీ అప్పటికే ఇల్లు పూర్తిగా దగ్ధమైందని తెలిపారు. ఈ సంఘటనలో ఇంట్లో బియ్యం, వంట పాత్రలతో పాటు కొంతనగదు, కాళ్ల వెండిపట్టీలు కాలిపోయాయని, ఆ కుంటుంబం కట్టుబట్టలతో మిగిలి పోయిందని కాలనీ వాసులు తెలిపారు. జరిగిన సంఘటనపై రెవెన్యూ అధికారులకు సమాచారమిచ్చినట్టు మాజీ ఎంపిటిసి వీరస్వామి తెలిపారు.

## డివిజన్ అధయక్షుడిగా హింగోలి అశోక్





**నర్సంపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త**
సమాచార హక్కు చట్టం రక్షణ కమిటి నర్సంపేట డివిజన్ అధ్యక్షుడిగా నల్లబెల్లి మండలం నందిగామ గ్రామానికి చెందిన హింగోలి అశోక్‌రావును ప్రధాన కార్యదర్శిగా మేడిపెల్లి సుధాకర్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చిలువేరు కర్ణాకర్ ఆదేశానుసారం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ ఓ ప్రకటణలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు చట్టం ఆయువు పట్టులాంటిదని ఈ చట్టాన్ని ప్రజలందరు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. దీని కోసం ఈ సంఘంలో పని చేసే ప్రతి వ్యక్తి నిస్వార్థ్యంగా చట్టాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి అండగా నిలవడంతో పాటు సత్వర నా ్యయం జరిగేలా చూడాలని ఆయన సూచించారు. తమపై నమ్మకంతో సమాచార హక్కు చట్టం 2005కు సంబందించిన కమిటీలో అవకాశం కల్పించిన రాష్ట్ర, జిల్లా బాధ్యులకు అశోక్‌రావుతో పాటు సుధాకర్‌లు కృత్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో జెండా ఆవిష్కరించిన కార్పోరేటర్

**పోచమ్మమైదానం, ఆగష్టు 15, ప్రభాతవార్త**
భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా ముందుకు సాగాలని, యువత జాతీయ భావంతో బాధనయతగా మెదలాలని ఆకాంక్షిస్తూ 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని స ్వతంత్ర్య భారత వజ్రోత్సవాలలో భాగంగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 24వ డివిజన్‌లోని ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రైమరీ హైస్కూల్ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 24వ డివిజన్‌కార్పొరేటర్ ఆకుతోట తేజస్వీ శిరీష్, హాజరై జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, డివిజన్ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




## పేదల పక్షపాతి కేసిఆర్

-ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



పరకాల, ఆగస్టు 15, ప్రభాతవార్త

పేదల గురించి ఆలోచించే ఒకే ఒక్క నాయకుడు సీఎం కేసిఆర్ అని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలు పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన ఆసరా పెన్షన్లను పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో పట్టణానికి చెందిన పలువురు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే పింఛన్లతో ఇంట్లో వృద్ధుల గౌరవం పెరిగిందని చెప్పారు. గత ప్రభుత్వాల హయాంలో పెన్షన్లు సరైన సమయానికి అందేవి కావన్నారు. రూ.200 పెన్షన్ కోసం కాళ్లు అరిగేలా తిరగాల్సి వచ్చేదన్నారు. వృద్ధులను సీఎం కేసిఆర్ పెద్ద కొడుకులా ఆదుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, ఎంపిపి తక్కళ్లపెల్లి స్వర్ణలత, జడ్పిటిసి మొగిళి, కౌన్సిలర్లు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆట వస్తువుల పంపిణీ




రాయపర్తి, ఆగస్టు 15, ప్రభాతవార్త

మండలంలోని ఊకల్ గ్రామంలోని జడ్పిహెచ్ ఎస్ పాఠశాలలో 75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం సింజెంటా సీడ్స్ కంపెనీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రూ.8వేల విలువ చేసే ఆట వస్తువులను విద్యార్థులకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంచారపు మరినాథ్, రాయపర్తి పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి, ఎంపిటిసి నార్లాపురం రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదగిరిరెడి , సంస్థ ప్రతినిధులు హేమంత్ కుమార్, రవీందర్‌రెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

పర్వతగిరి, ఆగస్టు 15, ప్రభాతవార్త

వరంగల్ రూరల్ జిల్లా పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామంలోని 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం జెండా ఆవిష్కరణ చేసి యూత్ అధ్యక్షులు వల్లందాస్ మనోహర్ ఈ కార్యక్రమానికి విచ్చేసిన సర్పంచ్,సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు అమడగాని రాజుయాదవ్, ఎంపిటిసి అత్తి రేవతికుమార్, వడ్లకొండ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు వల్లందాసు రంగయ్య, చిన్న వల్లందాస్ కుమారస్వామి, వల్లందాస్ రంగయ్య, ముఖ్య సలహాదారులు వల్లందాసు రంగయ్య, ఎక్స ఎంపిటిసి వల్లందాస్ కుమార్, ఉపాధ్యక్షుడు వల్లందాసు రాజేంద్రప్రసాద్, సలహాదారులు వల్లందాస్ భాస్కర్, వల్లందాస్ అశోక్, వి.రాములు, వల్లందాస్ సుమన్, అనిల్, కార్యదర్శి నరుకుడు విజయ్, సహాయ కోశాధికారి ఇల్లందుల రాజశేఖర్, కోశాధికారి మంద రవీందర్ గ్రేమ్, సెక్రెటెర్స్ వి.శివ, వి.అభిల్ తదితరులు పాల్గొన్నారు.

# బంగారు తెలంగాణ లక్ష్యంగా కేసిఆర్ పాలన

పరకాల, ఆగస్టు 15, ప్రభాతవార్త

బంగారు తెలంగాణ సాధనే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసిఆర్ పరిపాలన ముందుకు సాగుతుందని పరకాల శాసన సభ్యుడు చల్లా ధర్మారెడ్డి అన్నారు. 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది త్యాగ ఫలితాల వల్ల ఏర్పడిన భారతదేశం నేడు ప్రపంచంలోనే గుర్తింపు తెచ్చుకుందన్నారు. స్వాతంత్ర్య సమరయోదుల త్యాగాలను కొనియాడారు. స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల సందర్భంగా వచ్చిన ఈ స్వాతంత్ర్య వేడుక ప్రత్యేకమైనది అన్నారు. స్వాతంత్ర్య సమరయోదుల స్ఫూర్తితో వజ్రోత్సవ వేడుకలు విజవంతం చేయాలన్నారు. ఆగస్టు 22 వరకు జరిగే వజ్రోత్సవ వేడుకల్లో ప్రజలంతా భాగస్వాములవ్వాలని కోరారు. ప్రతి ఇంటింటా జాతీయ జెండాను సగర్వంగా ఎగరవేయాలన్నారు. భారత దేశ స్వాతంత్ర్య స్ఫూర్తిని చాటి చెప్పాలా గ్రామ గ్రామాన వజ్రోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర మాత్రమేనన్నారు. మంగళవారం ఉదయం 11:30 గంటలకు సామూహిక స్వాతంత్ర జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. మన దేశం మొత్తం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచేలా మనమంతా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖ అధికారులు, తెరాస నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### పరకాల పట్టణంలో....

75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సోమవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా స్థానిక మండల రెవిన్యూ తహసీల్దార్ కార్యాలయం నందు తహసీల్దార్ జగన్నాధరెడ్డి జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు జడ్జి దిలిప్‌కుమార్, ఎంపిడివో కార్యాలయం వద్ద ఎంపిపి తక్కళ్లపెల్లి స్వర్ణలత, పోలీసు స్టేషన్‌లో సిఐ పుల్యాల కిషన్, మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ చైర్మన్ సోదా అనిత, రామకృష్ణ వ్యవసాయ శాఖ కార్యాలయంలో చైర్మన్ బండి సారంగపాణి, పథకాలను ఆవిష్కరించారు. పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు విద్యా, వ్యాపార, వాణిజ్య, సంస్థలల్లో జాతీయ పతకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎందరో మహానుభావులు త్యాగల ఫలితంగా స్వాతంత్ర్యం సాధించుకొన్నామని అన్నారు.

### కాంగ్రెస్ ఆధ్వర్యంలో....

75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టన సమన్వయ కమిటీ అధ్యక్షుడు దుబాసి వెంకటస్వామి హాజరై జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాలాపన చేసి పట్టణ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ల గడిచిన సందర్భంగా స్వాతంత్ర్యానికి ముందు స్వాతంత్రానంతరం ఈ దేశం కోసం కాంగ్రెస్ పార్టీ చేసిన కృషి, అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలు గుర్తించాలని, తమ స్వార్ధ రాజకీయ కోసం మతత్వపు విదేశాలు సృషి ంచే వారి వలలో పడకుండా ప్రలు అప్రమత్తంగా ఉండాలని, కాంగ్రెస్ పార్టీ లేనిదే భారతదేశం లేదనే చరిత్ర చెప్పిన సత్యాలను వక్రీకరించే ప్రయత్నం చేస్తున్న చీకటి శక్తులను ఈ దేశం నుండి తరిమికొట్టేందుకు ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నాటి ఉద్యమ కార్యక్రమంలో కాంగ్రెస్ ఆర్టీ ఉపాధ్యక్షులు దావు పరమేశ్వర్, మైనార్టీ సెట్ అధ్యక్షులు ఎండి. అలీ, సంఘం అధ్యక్షుడు అదాముగాము బి.రాజు, యూత్ టౌన్ అధ్యక్షులు పార్లమెంట్ ఇంచార్జి బి.రాజు, కృష్ణ, లింగాల సతీష్, యూత్ నాయకులు చందుపట్ల రాజు, జిల్లా నాయకులు బాబు, మైనార్టీ ఉపాధ్యక్షులు సాదిక్, మంద నాగరాజు, మంద చిన్న, అల్లము రఘునాదం, ఎండి సలీముద్దిన్, బొచ్చు రాకేష్, ఒంటేరు శ్రావణ , మచ్చ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

### వాడవాడల్లో మువ్వెన్నెల త్రివర్ణ పతాకం

### ఘనంగా 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు







## శివాజీ యువసేన ఆధ్వర్యంలో తిరంగ ర్యాలీ



పరకాల, ఆగస్టు 15, ప్రభాతవార్త

ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా శివాజీ యువసేనా నాయకుడు వెనిశెట్టి రాజేష్ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ బైక్ ర్యాలీని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌పి జయంత్‌లాల్ ప్రారంభించారు. బస్టాండ్ నుండి పట్టణ పురవీదుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయంత్‌లాల్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా భారత ప్రధాని నరేంద్రమోది పిలుపు మేరకు నాడు దేశస్వాతంత్ర్య కొరకు బ్రిటీష్ పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాడి వారి ప్రాణాలను సైతం త్యాగం చేసిన వేలాది అమరులని నివాళి అర్పిస్తూ ప్రతి భారతీయుడు అజాదికా అమృత్ వమోత్సవ్ భాగస్వామ్యులు కావాలన్నారు. నాటి ఉద్యమాన్ని నడిపిన మహనీయుల వీరగాధనలు భావితరాలకు తెలియ పరచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కాలం గురుప్రసాద్, జెబ్జంకి పూర్ణచారి, పురుషోత్తం, ధర్నా నారాయణదాస్, శివాజీ, యువసేన నాయకులు రాజేష్, అజాపాషీ ఖాసీం, రాహుల్, హేమత్, వంశీకృష్ణ, రాజ్‌కుమార్, అత్తాప్, రాకేష్,భారత్, సుధీర్ పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### మండలంలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

రాయపర్తి, ఆగస్టు 15, ప్రభాతవార్త

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు రాయపర్తి మండలంలో ఘనంగా నిర్వహించారు. అమరవీరుల స్థూపం వద్ద టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, తహసీల్దార కార్యాలయంలో తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ, పోలీస్టేషన్‌లో ఎస్ఐ బండారి రాజు, గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గారే ఎస్ఐ బండారి రాజు, గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గారే నర్సయ్య, రైతు వేదిక ఆవరణంలో రైతుబందు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, ప్రాథమిక వ్యవసాయ కార్యాలయంలో చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి,లు జెండాలు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బిల్లా సుధీర్‌రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు నరి సింహాచార్యులు,జిల్లా నాయకులు కాంచనపల్లి వనజ రాణి, మాజీ మార్కెట్ చైర్మన్ మచ్చ లక్ష్మినారాయణ, పార్టీ ఉపాధ్యక్షులు ఎండి.నయీమ్, గబ్బెట బాబు, ఉందాటి సతీష్, మంత్రి పీఏ మార్గం సారంగం, రాయపర్తి సర్పంచ్ గారే నర్సయ్య, ఎంపిటిసి బిల్లా రాధికా, సుభాష్‌రెడ్డి, ఐత రామ్‌చందర్, కందికట్ల రాధమ్మ, రాజయ్య, వీరస్వామి, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్‌గౌడ్, మండల పార్టీ యూత్ అధ్యక్షులు ముత్తడి సాగర్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్‌లు ఎండి.ఉస్మాన్, రామస్వామి, కార్యదర్శి రామారావు, ఐనవోలు దేవస్థాన డైరెక్టర్ చిన్నాల ఉపలయ్య, బీసీ సెల్ అధ్యక్షుడు చెవ్వు కాశి, ఉపాధ్యక్షుడు వేణు, మండల నాయకులు పతంగి నర్సయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, పార్టీ ముఖ్య నాయకులు సత్తూరి నాగరాజు, మచ్చ సత్యం, నర్సింహామూర్తి, బాషబోయిన సుధాకర్, చందు మల్లేష్ చందు రామ్ పాల్గొన్నారు.





# మురిసిన మువ్వన్నెల జెండా

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు మరువలేనివి

## వారి స్ఫూర్తితోనే ముందుకు సాగాలి

## రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



**ప్రభాతవార్త, ప్రతినిధి, హన్మకొండ:** స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు రక్తతర్పణం చేసి వారి త్యాగాల ఫలితమే నేడు దేశం స్వతంత్రంతో విరజిల్లుతున్నదని సమరయోధుల త్యాగాలను వృధా కానివ్వకుండా వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా సోమవారం హన్మకొండ రాంనగర్‌లోని మంత్రి నివాసంలో, అనంతరం క్యాంపు కార్యాలయంలో, అతిధి గృహంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను కొనియాడుతూ వారి స్ఫూర్తితో వజ్రోత్సవ వేడుకలను విజయవంతం చేయాలన్నారు. ఆగస్టు 8 నుండి 22 వరకు జరిగే కార్యక్రమాల్లో ప్రజలంతా ఖచ్చితంగా భాగస్వాములు కావాలన్నారు. ఇంటింటా వాడవాడలా రాష్ట్రవ్యాప్తంగా జాతీయ జెండా ఎగురవేయాలన్నారు. నేటి యువతకు నాటి ఉద్యమ నేపథ్యం గురించి తెలియచేయాలని, నేడు స్వాతంత్ర్య జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గాంధీజీ ఆశయాలను మనమంతా ఆచరించాలని, ప్రజాస్వామ్యం పరిణమిల్లేలా చేయాలని, దేశం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచేలా కృషి చేయాలన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 వసంతాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయంలోనే కాకుండా పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మరియు పలు పార్టీల కార్యాలయాలు, కళాశాలలో మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. ఒకవైపు భారత స్వతంత్ర వజ్రోత్సవ వేడుకలు జరుగుతున్న సందర్భంలో ఈ వేడుకలను ప్రజలంతా కన్నుల విందుగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### పశ్చిమ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో

స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పశ్చిమ



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ జాతీయోద్యమ స్ఫూర్తితో ఉద్యమించాలి. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను పణంగా పెట్టిన అమరవీరుల స్ఫూర్తిగా తీసుకోని పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు డివిజన్ కార్పోరేటర్లు, అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ భవన్‌లో

75వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ భవన్‌లో సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన కాంగ్రెస్ పార్టీలో తాము ఉండడం అదృష్టంగా భావిస్తున్నామని, మహాత్మా గాంధీ గారి నేతృత్వంలో స్వతంత్రం కోసం పోరాడిన నెహ్రూ, వల్లభాయి పటేల్, మరియు భారత రాజ్యాంగ నిర్మాత డా॥ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజాస్వామ్య ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ కృషి వల్లనే ఏర్పాటయిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ రాజయ్య, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, నాయకులు నామిండ్ల శ్రీనివాస్, అయూబ్, రామకృష్ణ, సరళ, విక్రమ్, గణేష్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.



## స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తిని కొనసాగిద్దాం

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 15, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తిని కొనసాగిద్దాం అని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో రిజిస్ట్రార్ ఆచార్య బి.వెంకట్రామరెడ్డి నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేసి ప్రసంగించారు. విశ్వవిద్యాలయ పాలక మండలి సభ్యులు డాక్టర్ గుండాల మదన్‌కుమార్, డాక్టర్ జి.నాగేంద్రబాబు, ఆచార్య పి.మల్లారెడ్డి, టి.మనోహర్, టి.సుమతి ఉమామహేశ్వరి సమక్షంలో వివేచనా కేయూ న్యూస్ లెటర్ సంచికను ఆచార్య టి.శ్రీనివాసరావు, డాక్టర్ బి.దీపాజ్యోతి, డాక్టర్ పృథ్వీరాజ్ వల్లాలతో కలిసి ఆవిష్కరించారు. జాతీయ సేవా పథకం వాలంటీర్లతో శోభాయాత్రను విశ్వవిద్యాలయం నుంచి రేడియోస్టేషన్ వరకు నిర్వహించారు.



## అంబరాన్నంటిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**శాయంపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త:** 76వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శాయంపేట మండలం సీఐ శ్రీనివాసరావు శాయంపేట పోలీస్‌స్టేషన్‌లో జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం సీఐ శ్రీనివాసరావు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను కొనియాడారు. ఈనెల 22వరకు జరిగే వజ్రోత్సవ వేడుకల్లో ప్రజలంతా భాగస్వాములు కావాలని కోరారు. ప్రతీ ఇంటింటా జాతీయజెండాను ఎగురవేయాలన్నారు. అనంతరం ఎస్ఐ ఇమ్మడి వీరభద్రరావు మాట్లాడుతూ నేడు ఉదయం 11.30గంటలకు సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో శాయంపేట పోలీస్‌సిబ్బంది, నవోదయ స్కూల్ విద్యార ఇథని విద్యార్థులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాజు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.శాయంపేట కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో మండలపార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డిజాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే మండలంలోని పెద్దకొడెపాకలో గ్రామసర్పంచ్ అబ్బుప్రకాష్‌రెడ్డి గ్రామపంచాయతీ కార్యాలయంలో





జాతీయపతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, యువకులు, విద్యార్థులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.




## ఘనంగా ఫైన్‌స్కూల్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 15, ప్రభాతవార్త:** నయీమ్ నగర్‌లోని ఫైన్‌స్కూల్‌లో ఆగస్టు 15స్వాంతంత్ర్య దినోత్సవం వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. విద్యార్థులు వివిధ వేషధారణలతో అందరిని ఆకట్టుకుని అబ్బురపరిచారు. స్వాతంత్రం కోసం వీరమరణం పొందిన అమరులను స్మరిస్తూ వారి త్యాగ ఫలితమే ఈరోజు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం అని తెలిపారు. ఈసందర్భంగా పాఠశాల పరిసర ప్రాంతంలో సుమారు ఒక కిలోమీటరు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు దేశభక్తిని చాటుకునే విధంగా పాటలు, ఉపన్యాసాలు, నృత్యాలు, వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఫైన్ విద్యాసంస్థల అధిపతి శ్రీముగల కుమార్ యాదవ్, డైరెక్టర్ రాజేంద్రకుమార్, ప్రధానోపాధ్యాయురాలు కవితరాణి మాట్లాడుతూ స్వాతంత్రంకోసం కృషిచేసిన మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ పుల్లా శ్రీనివాస్‌కు సామాజికసేవా అవార్డుప్రధానం



**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 15, ప్రభాతవార్త:** ఆల్ ఇండియా యూనివర్శిటి ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కేయూ ఎస్టీ ఎస్సీ యూనియన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుల్లా శ్రీనివాస్‌కు ఉత్తమ సామాజిక సేవా అవార్డు లభించింది. ఈ మేరకు సోమవారం హన్మకొండ పోలీస్‌పరేడ్ గ్రౌండ్‌లోజరిగిన స్వాతంత్ర వేడుకలలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుల చేతుల మీదుగా డాక్టర్ పుల్లాశ్రీనివాస్‌కు అవార్డు ప్రశంసాపత్రం అందచేశారు.

### ఉత్తమ గ్రామసర్పంచ్‌గా ఆకుతోట రాజేష్:

శాయంపేట మండలం నేరేడుపల్లి గ్రామ యువసర్పంచ్ ఆకుతోట రాజేష్‌ను స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ గ్రామసర్పంచ్‌గా ప్రభుత్వ చీఫ్‌విప్ ధాస్యం వినయ్‌భాస్కర్, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు శాలువాతో సన్మానించి ప్రశంసపత్రం అందించారు. నేరేడుపల్లి గ్రామసర్పంచ్‌గా ఉత్తమ అవార్డు సాధించడం సంతోషంగా ఉందన్నారు. కేవీపీఎస్ ఆధ్వర్యంలో జెండా పండుగ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాయంపేట మండల కార్యదర్శి మామిడి రమేష్, బలిజ నర్సింహారాములు, రేణుకుంట్ల సదయ్య, మశికరాజు పాల్గొన్నారు.




## నూతన పెన్షన్ పత్రాలు అందించిన ఎమ్మెల్యే



నర్సంపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త

75 ఏండ్ల స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల సందర్భంగా తెలంగాణ ప్రభుత్వంచే పది లక్షల మందికి నూతన పెన్షన్ల పంపిణి కార్యక్రమాన్ని నేడు నర్సంపేట క్యాంపు కార్యాలయంలో ప్రారంభించి లబ్ధిదారులకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 36 లక్షల మందికి అన్ని రకాల పెన్షన్లు అందిస్తుందన్నారు. దానితో పాటు నేడు మరో 10లక్షల మందికి నూతన నెప్షన్లు లబ్దిదారులకు మంజూరి చేసింది. కాగా నర్సంపేట నియోజకవర్గంలో మొత్తం 11200 మందికి నూతన పెన్షన్‌లు మంజూరయ్యాయన్నారు. నేడు 75 ఏండ్ల స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల సందర్భంగా నిర్వహించిన పెన్షన్ల పంపిణి కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా 300 మంది లబ్ధిదారులకు ఆసరా పెన్షన్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన ఎంపిపిలు, జడ్పిటిసిలు, పిఎసిఎస్ చైర్మన్లు, నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్‌లు, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఇతర నాయకులు, ఆసరా పెన్షన్ లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రతిభ చాటిన విద్యార్థికి సహాయం



చెన్నారావుపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త

మండలంలోని పాపయ్యపేట గ్రామంలోని గుడ్‌షఫార్డ్ పాఠశాలలో ప్రతిభ చాటిన విద్యార్థినికి ఉపాధ్యాయులు సహకారం అందించారు. పాఠశాలకు చెందిన చినూరి అఖిల ఇటీవలే పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ప్రతిభను చాటుకుంది. ఈ మేరకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా గ్రామానికి చెందిన మేడి కమల్‌గౌడ్ ఇచ్చిన ఆర్థిక సహాయం చెక్కును విద్యార్థినికి అందించారు. తమ ప్రతిభను గుర్తించి సహకరించిన దాతకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జోసఫ్‌విజయ్, ఇంచార్జి ప్రిన్సిపాల్ శ్రావణ్‌కుమార్, ఉపాద్యాయులు రాంబాబు తదితరులు ఉన్నారు.

## ఉత్తమ ఉద్యోగిగా ఎంపిడివో సుమన వాణి

ఖానాపురం, ఆగస్టు 15, ప్రభాతవార్త

75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా అజాదికా అమృత్ మహోత్సవాలను మండలంలో ఘనంగా నిర్వహించారు. జిల్లాలో ఉత్తమ ఉద్యోగస్తులకు కలెక్టర్ గోపి చేతుల మీదుగా అవార్డులను ప్రధానం చేశారు. మండలంలోని ఉత్తమ ఉద్యోగిగా ఎంపిడివో సుమనవాణి ఎంపిక కావడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఉత్తమ సర్పంచ్‌గా నాజితండా సర్పంచ్ బాలకిషన్, కీర్యతండా సర్పంచ్ హట్యాలను అవార్డులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# డివిజన్‌లో రెప రెపలాడిన ముువ్వెన్నెల జెండా

నర్సంపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త

75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సోమవారం నర్సంపేట డివిజన్‌లో మువ్వెన్నెల జెండా రెపరెపలాడింది. ఇందులో భాగంగా నర్సంపేట పట్టణంలో క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమీషన్ వెంకటస్వామి, వైస్ చైర్మన్ మునిగాల వెంకటస్వామి, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు. అటవీశాఖ కార్యాలయంలో ఎంఆర్వో రమేష్, స్థానిక మున్సిబ్ కోర్టులో న్యాయమూర్తి శిరీష తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎఐసిసి సభ్యులు మజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జెండావిష్కరణ చేయగా పిసిసి సభ్యులు పెండెం రామనంద్, నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, కౌన్సిలర్లు, ఎలకంటి విజయ్, ములుకల వినోద సాంబయ్య, ఇతర నాయకులు పాల్గొన్నారు.

బిజెపి పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి జెండావిష్కరణ చేయగా డివిజన్ యువ నాయకుడు రాణా ప్రతాప్‌రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ వడ్డె నర్సింహరాములు, పట్టణ అద్యక్షులు బాల్నె జగన్ తదితరులు పాల్గొన్నారు.

రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో పవన్‌కుమార్, ఏసిపి కార్యాలయంలో ఏసీపీ సంపత్‌రావు, పోలీస్టేషనలో సిఐ పులి రమేష్‌గౌడ్, తహసీల్దార్ కార్యాలయంలో రాంమూర్తి, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ చంద్రమౌళి, వాసవి కళ్యాణమండపంలో సింగిరికొండ మాధవశంకర్, సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ మురాల మోహన్‌రెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి మోతె కళావతి, మండల సమాఖ్య కార్యాలయంలో అధ్యక్షురాలు మోటూరి శ్వేత, గ్రందాలయంలో గంప రాజేశ్వర్‌రావు గౌడ్, కుమారస్వామి, సిపిఎం పార్టీ కార్యాలయంఒల కోరెబోయిన కుమారస్వామి జెండాను ఎగురవేశారు. అదేవిధంగా ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు జెండాలు ఎగురవేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

### చెన్నారావుపేటలో...

75వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మండలంలో సోమవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను పురస్కరించుకొని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి బాదావత్ విజేందర్, రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దార్ బన్సీలాల్, పోలీస్టేషన్‌లో ఎస్ఐ మహేందర్, మండల సమాఖ్యలో అధ్యక్షురాలు వర్ధెల్లి భాగ్య, చెన్నారావుపేట, అమీనాబాద్ సొసైటిల్లో చైర్మన్లు సత్యనారాయణరెడ్డి, మురహరి రవి, కస్తూర్బా గురుకులంలో స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, అమీనాబాద్ మోడల్ పాఠశాలలో ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి, రైతువేదికలో ఏఇవో స్మిత, టిఆర్ఎస్ కార్యాలయంలో వైస్‌ఎంపిపి కంది కృష్ణారెడ్డి, కాంగ్రెస్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్, చెన్నారావుపేట గ్రామ పంచాయతీలో సర్పంచ్ కుండె మల్లయ్య, అక్కల్‌చెడలో సర్పంచ్ తూటి పావని, అమీనాబాద్‌లో సిద్దెన రమేష్, లింగాపురంలో తప్పెట రమేష్, లింగగిరిలో మాదారపు భాస్కర్‌తో పాటు హమాలీ, ఆటో యూనియన్, అంగన్వాడి కేంద్రాల్లో జాతీయ జెండాలు ఎగురవేశారు.

### దుగ్గొండిలో.....

స్వాతంత్ర్య దినోత్సవం మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో ఎంఆర్వో సంపత్‌కుమార్, వ్యవసాయ కార్యాలయంలో ఏవో దయాకర్, ప్రశాంతి మహిళా సమాఖ్య భవనంలో అధ్యక్షురాలు తాళ్లపెల్లి సాంబలక్ష్మి, ఎస్‌బిఐ బ్యాంకులో మేనేజర్ పవన్‌కుమార్, పోలీస్టేషన్‌లో సిఐ సూర్యప్రసాద్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ప్రార్ధన లాలస, పోస్టాఫీస్‌లో సబ్ పోస్టాఫీస్ అనుదీప్, తొగర్రాయి పోస్టాఫీస్‌లో సబ్ పోస్టు మాస్టర్ నిలిమాదీప్తి, టిఆర్ఎస్ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో అధ్యక్షులు ఊరటి మైపాల్‌రెడ్డి,బట్టు పైడి, గుడిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ప్రిన్సిపాల్ మంజుల, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రవీణ్‌కుమార్, మహాత్మగాంధీ జ్యోతిరావు పాఠశాలలో ప్రిన్సిపాల్ దేవేందర్, ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపిడివో కృష్ణప్రసాద్, ఎంపిటిసిలు బండి జగన్నాథం, మోర్తాల రాజు, సుమన్, కొల్లూరి విజయమోహన్‌రావు, ఆర్ఐ ఆనంద్‌కుమార్, పిఆర్ఎఇ వెంకటేశ్వర్లు, ఎంపివో శ్రీధర్‌గౌడ్, రవికుమార్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

### ఖానాపురంలో....

భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఎంపిడివో కార్యాలయంలో వేములపల్లి ప్రకాష్‌రావు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుహాసిని, స్థానిక పోలీసేటషన్‌లో ఎస్ఐ తిరుపతి, పిఎసిఎస్‌లో ఓడీసీఎంఎస్ రామస్వామినాయక్, అన్ని పార్టీ కార్యాలయాల్లో ఆయా నాయకులు, మండలంలోని 20 గ్రామ పంచాయతీలలో గ్రామ సర్పంచ్‌లు మువ్వెన్నల జెండాను ఎగుర వేశారు.

### నెక్కొండలో....

75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నెక్కొండ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. నెకొ ్కండ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి జాటోతు రమేష్‌నాయక్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ డీఎస్.వెంకన్న, మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో సర్పంచ్ సొంటి యుమున రంజిత్‌రెడ్డి మండలంలోని ప్రతి గ్రామంలో ఆయా కార్యాలయంలో జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు.











### నల్లబెల్లిలో....

75వ స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాలల్లో త్రివర్ణ పథకాన్ని అన్ని వర్గాల ప్రజలు అన్ని శాఖల అధికారులు పాఠశాలల్లో ఎగుర వేశారు. మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దూలం మంజుల, పోలీస్టేషన్‌లో ఎస్ఐ నార్లాపురం రాజారాం, ఆయా గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు, వివిధ పార్టీ కార్యాలయాల్లో పార్టీ నాయకులు, ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జడ్పిటిసి, జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి, ఎంపిడివో విజయ్‌కుమార్, మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, వివిధ శాఖల అధికారులు ఎంపిటిసిలు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఒంటికాలుపై వీఆర్‌ఏల వినూత్న నిరసన

నర్సంపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త

వీఆర్ఏల రాష్ట్ర ఐక్య కార్యచరణ కమిటి ఆదేశాల ప్రకారం నర స ంపేట తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో 22వ రోజు నిరవదిక సమ్మె కొనసాగించారు. 75వ స్వాతంత్ర య దినోత్సవం సందర్భంగా సమెమ శిబిరం ముందు జెఏసీ చైర్మన్ బిర్రు సునిల్ కుమార్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వీఆర్ఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో కందికొండ అనిల్, పెండ్యాల పురుషోత్తం, వనం గణేష్, అల్లె అనిల్, అలకుంట సురేష్, ఆరె శోభ, నాగదీప్తి విజయలక్ష్మి, ఫర్జానా తదితరులు పాల్గొన్నారు.

### చెన్నారావుపేటలో.

న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం వీఆర్ఏలు చేపట్టిన సమ్మె నిరంతరం కొనసాగుతుంది. ఇందులో భాగంగానే వీఆర్ఏలు సోమవారం శాంతియుత విధానంలోనే వినూత్న నిరసన చేపట్టారు. దేశ స్వాతంత్ర్య వేడుకలు పురస్కరించుకొని అందరు కోలాహలంగా ఉండగా తాము మాత్రంతీవ్ర నిరాశలో ఉన్నమాంటూ వీఆర్ఏలంతా ఒంటికాలుపై నిల్చొని ఒంటికాలుపై నిలుచొని కొరివిదండాలు తీసి నిరసన తెలిపారు.గతంలో ఇచ్చిన హామలు నెరవేర్చే వరకు సమ్మె కొనసాగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమలో జెఏసి చైర్మన్ రాజు, జనరల్ సెక్రటరి రాజశేఖర్, శివకోటి, శోభారాణి, స్రవంతి, రమేష్, సునిల్, శ్రీనివాస్, కాంతయ్య ఉన్నారు.

### దుగ్గొండిలో....

వీఆర్ఎల సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలని వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు తాళ్ల సారయ్య అన్నారు. మండల కేంద్రంలో సోమవారం నాటికి నిరవదిక సమ్మె 23వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ అర్హులైన వారికి పదోన్నతులు ఇవ్వాలన్నారు. కనీస వేతనం అమలు చేయాలన్నారు. శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. చాలిచాలని వేతనాలతో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. 20 రోజుల నుండి సమ్మె చేస్తున్నా ఎవరు పటి ంచుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో గై నాగరాజు, కుమారస్వామి, పర్లపల్లి రవీందర్, మురళి, పైడయ్య, సదానందం, సారంగం, పాషా, రామ్‌రాజ్ పాల్గొన్నారు.



# ములుగులో కన్నుల పండుగగా స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు

## స్వాతంత్ర్య ఫలాలు ప్రతిఒక్కరు అనుభవించాలి

## కొత్త పింఛన్‌లతో వృద్దులు, వితంతువులకు ఆసరా

## నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలి

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎం.ఎస్ ప్రభాకర్ రావు

*ములుగు, ఆగష్టు 15, ప్రభాతవార్త :*

15 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ములుగు కలెక్టరేట్‌లో సోమవారం కన్నుల పండుగగా జరిగాయి. ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత ్వం తరపున ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ ఎం.ఎస్ ప్రభాకర్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వ విప్ ప్రభాకర్ రావు, ములుగు కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య, ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్‌తో కలిసి జాతీయ పతాకావిష్కరణ జరిపిన అనంతరం పోలీసు గౌరవ వందనం స్వీకరించి ప్రసంగించిన అనంతరం స్వాతంత్ర్య సమరయోధులను సన్మానించారు. జిల్లా విద్యాశాఖ తరపున విద్యార్థినీ విద్యార్థులతో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ములుగు జిల్లాకు కొత్తగా 8,424 మందికి కొత్తగా ఆసరా పింఛన్‌లు మంజూరు చేయగా లబ్దిదారులకు ప్రభుత్వ విప్ చేతుల మీదుగా లబ్దిదారుల పెన్షన్ ఐడి కార్డులు, చెక్కులను వారికి అందజేశారు. తరువాత వివిధ శాఖల్లో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు అవార్డులు అందజేశారు. జిల్లాలో ఎంపిక చేయబడిన ఇంటింటా ఇన్నోవేటర్స్ చాగర్ల సాయిచరణ్, పొన్నం రాణా ప్రతాప్, గంప మధూకర్‌లు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ప్రభుత్వ విప్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ప్రభాకర్ రావు మాట్లాడుతూ 75 ఏండ్ల స్వాతంత్ర్య ఫలాలు ప్రతి ఒక్కరు అనుభవించాలని, ప్రతి ఒక్క వ్యక్తి దేశభక్తిని, సేవా భావాన్ని కలిగి ఉండాలని, స్వాతంత్ర్య స్ఫూర్తితో ముందుకు పోవాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఎన్నో సంక్షేమ పథకాలను రూపొందిస్తుందని, ప్రతి సంక్షేమ పథకం అర్హులైన వారికి అందేలా అధికారులు చూడాలని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం ఆజాదీకా అమృత్ మహోత్సవం జరుపుకోవాలని షెడ్యూల్ రూపొందించిందని, షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పీఓ అంకిత్, ఓఎస్‌డి గౌస్ ఆలం, ఏఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్, అదనపు కలెక్టర్ రెవెన్యూ వై.వి గణేష్, ఆర్డీఓ రమాదేవి, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, పోలీసుల సిబ ్బంది పాల్గొన్నారు.

**భారీ భద్రతా నడుమ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...**

75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడకలను పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు భారీ బందో బస్తు నిర్వహించారు. పోలీసులు అడుగడుగున భద్రతా చర్యలు తీసుకోగా, సాయుధ పోలీసులు కలెక్టరేట్ చుట్టూ పహరా కాశారు.

**పాటలతో అలరించిన సాంస్కృతిక సారథులు...**

స్వాతంత్ర్య దినోత్సవ వేడకల సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ సాంస్కృతిక సారథులు పాటలు పాడి సభికులకు అలరించారు. త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయడానికి ముందు సాంస్కృతిక సారథులు సుమారు 15 మంది గాయకులు పలు దేశభక్తి గేయాలు పాడి పలువురిని ఉత్తేజపరిచారు.








# మల్లంపల్లి దీక్ష శిభిరంపై కుట్రలు

## -- ములుగు ఎస్ఐ కి పిర్యాదు

## -- 20వ రోజు రిలే నిరహార దీక్షను విజయవంతం చేసిన వడ్డెర సంఘం

*ములుగు టౌన్, ఆగష్టు 15, ప్రభాతవార్త*

మల్లంపల్లి మండల సాధన కోసం ఏర్పాటు చేసిన రిలే నిరహార దీక్ష శిభిరాన్ని ఆదివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయుటకు ప్రయత్నించారని దీక్షా శిభిరంలో గల బల్లలను, శిభిరం యొక్క స్థంబాలను ధ్వంసం చేశారని సాధన సమితి నాయకులు ములుగు ఎస్ఐ ఓంకార్ యాదవ్‌కు పిర్యాదు చేశారు. ఈ చర్యలను పాల్పడిన దుండగులను గుర్తించి తక్షణమే చర్యలు తీసుకోవాలని మల్లంపల్లి మండల సాధన సమితి కోరుతుంది. ఇది ఉద్దేశపూర్వకంగా చేసిన చర్యగానే సాధన సమితి భావిస్తోందని అంతేగాక ఇది సాధన సమితి ఉద్యమ కారులకు బెదిరింపుగా కనపడుతుందని కాబట్టి ఉద్యమకారులకు భద్రత కల్పించే విధంగా దుండగులపై చర్యలు తీసుకోవాలని అన్నారు.మండల ఏర్పాటు కోసం చేస్తున్న ఉద్యమ కార్యచరణలో భాగంగా 20వ రోజు రిలే నిరాహార దీక్షలో మల్లంపల్లి వడ్డెర సంఘం స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం నాయకులు అల్లెపు రాజు మాట్లాడుతూ 20వ తేదీలోగా అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు మండలంపై స్పష్టత ఇవ్వాలని లేకుంటే చరిత్రహీనులుగా మిగిలిపోతారని మండలం వచ్చేంత వరకు సాధన సమితి చేపడుతున్న ఉద్యమానికి తమ పూర్తి మద్దతునిస్తూ తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సాధన సమితి నాయకులు గోల్కొండ రాజు, వడ్డెర సంఘం నాయకులు గొల్లైన సారంగం, అల్లెపు ఓదెలమల్లు, అల్లెపు రవి, గొల్లైన రవి, సాంబయ్య, మల్లయ్య, సాధన సమితి నాయకులు కానుగంటి సతీష్, కుక్కల సంపత్, ల్యాద శ్యామ్‌రావు, గోల్కొండ రవి, చిట్టిరెడ్డి రాంరెడ్డి, ముత్యాల వెంకటేశ్వర్లు, ఎండీ మోసిన్, వనపాకల దిలీప్, రాజేశ్వర రావు, గాజు అజయ్, పొను గోటి రవి, మహమ్మద్ బాబు ల్, మాచర్ల కర్ణాకర్‌రెడ్డి, ప్రతా ప్‌రెడ్డి,బలుగు గణేష్, దాసరి వెంకటేష్ పాల్గొన్నారు.



# జాతీయ జెండాను ఆవిష్కరించిన సీతక్క

*ములుగు, ఆగష్టు 15, ప్రభాతవార్త :*

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ములుగు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సీతక్క సోమవారం త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్య సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరు పునరంకితం కావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్లెల కుమారస్వామి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, కన్నాయిగూడెం జడ్పీటీసీ నామా కరంచంద్ గాంధీ, మండల అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా, చెన్నోజు సూర్యనారాయణ, వర్కింగ్ కమిటి అధ్యక్షులు ఆకుతోట చంద్రమౌళి, బండి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ బొక్క సత్తిరెడ్డి, వైస్ ప్రసిడెంట్ మర్రి రాజు, ఎంపీటీసీ తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

**ముంపు పొలాలకు నష్టపరిహారం చెల్లించాలి...**

ములుగు మండలంలోని మేడివాగు, జంగాలపల్లి జాతీయ రహదారి వెంట ఉన్న నీట మునిగిన పంటపొలాలను ఎమె ్మల్యే సీతక్క సోమవారం పరిశీలించారు. ఈ సంర్భంగా ఆమె మాట్లాడుతూ రామప్ప రిజర్వాయరు కావడంతో వందలాది ఎకరాలు పంట పొలాలు నీటమునిగాయని దీనితో జంగాలపల్లి, ఇంచర్ల, పాల్‌సాబ్ పల్లె, పాపయ్యపల్లె, జీవంతరావుపల్లె, కేశవాపూర్ గ్రామాల రైతులు నష్టపోతున్నారని ఆమె ఆవెదన చెందారు. నీట మునిగి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు.

**ములుగు వర్కింగ్ ప్రసిడెంట్‌గా ఆకుతోట...**

ములుగు వర్కింగ్ ప్రసిడెంట్‌గా అబ్బాపూర్ గ్రామానికి చెందిన ఆకుతోట చంద్రమౌళిని నియమిస్తూ కాంగ్రేస్ పార్టీ జాతీయ మహిళా ప్రధానకార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క సోమవారం ఉత్తర్వులు అందజేశారు.






# మండలంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

*గోవిందరావుపేట, ఆగష్టు 15, ప్రభాతవార్త:*

మండల వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ మరియు ప్రైవేటు



కార్యాలయాలలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. గోవిందరావుపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, తహసీల్దార్ కార్యాలయంలో రాజ్ కుమార్, పస్ర పోలీస్ స్టేషన్ కార్యాలయంలో సీఐ శంకర్‌లు జాతీయ జెండాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా తెలంగాణ ప్రభుత్వం 48 మందికి ఆసరా పించన్లు మంజూరు చేయడం జరిగింది. అట్టి పింఛను కార్డులను లబ్దిదారులకు అందజేయడం జరిగిందని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తెలిపారు. అలాగే పస్ర గ్రామంలో ఓరైతు పంట పొలంలో రైతులు విన్నూత రీతిలో జాతీయ జెండా ఆవిష్కరించి దేశ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాలలో మాజీ సర్పంచ్ పాయం నారాయణ, ఎండి షరీఫ్, జెడ్పిటీసీ తుమ్మల హరిబాబు, ఎంపిటీసీలు స్వరూప, కో ఆప్షన్ మెంబర్‌లు బాబార్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు పలకలు, బలపాలు పంపిణీ చేసిన పస్ర కానిస్టేబుల్

## అభినందించిన పస్ర ఎస్ఐ

*గోవిందరావుపేట, ఆగష్టు 15, ప్రభాతవార్త:*



స్వతంత్ర దినోవత్సవాన్ని పురస్కరించుకొని గోవిందరావుపేట మండలం మద్దులగూడెం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు పస్ర కానిస్టేబుల్ సంధ్య సోమవారంపలకలు, బలపాలు, కాంబాక్స్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులు బాగా చదువుకొని భవిష్యత్‌లో ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలని ఆక్షాకించారు. హెడ్ మాస్టర్ రవీంధర్ నాయక్ మాట్లాడుతూ చిన్నారులకు పలకలు, బలపాలు, కంబాక్స్‌లతో రూ. 8 వేల విలువగల సౌండ్ బాక్సులను అందజేశారు. ఈ విషయాన్ని పస్ర ఎస్ఐ కరుణాకర్‌రావు కానిస్టేబుల్ సంధ్యనుఅభినందించారు. ఓ పక్క ఉద్యోగినిగా విధులు నిర్వహిస్తూ మరో వైపు అనేక సామాజిక కార్యక్రమాలు సంతోషకరమని ఆయన అన్నారు. ఉపాధ్యాయులు బాలు, సోమ, సదర్ లాల్, సామ్‌సంగ్, లింగేశ్వర్,ఆదిలక్ష్మి, కళ్యాణి,రేణుక, అంగన్‌వాడీ టీచర్ అరుణ, వార్డు మెంబర్‌లు

# ముల్కనూర్‌లో స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలు

## -అన్ని వాడల్లో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

*భీమదేవరపల్లి, ఆగష్టు 15, ప్రభాతవార్త*

మేజర్ గ్రామపంచాయితీ ముల్కనూర్‌లో ఘనంగా స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల్లో త్రివర్ణ పతాకం ఎగురవేశారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే ఎ ఒసీఆర్‌సీ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి జాతీయ జెండా త్రివర్ణ పతాకంతో పాటు సహాకార సంఘాల పతాకాన్ని ఎగురవేశారు. ముల్కనూర్ గ్రామపంచాయితీ స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలకు జడ్పీటీసీ వంగరవి ముఖ్య అతిథిగా మాజరుకాగా గ్రామ సర్పంచ్ మాడుగుల కొమురయ్య త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. తెలంగాణ స్థూపం దగ్గర టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు శనిగడప సదానందం త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊసకోయిల ప్రకాష్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘ ముల్కనూర్‌ఆటో యూనియర్ పద్మశాలి కుల సంఘం వేముల రాజారామ్ ముదిరాజ్ కుల సంఘం రజక కుల సంఘం గ్రామంలోని మాడవాడలా దేశభక్తి గేయాలతో స్వాతంత్ర సమరయోదులకు స్పందించుకుంటూ వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించి స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుద్దాల రఘు గ్రామ పంచాయితీ కార్యదర్శి పూర్ణచందర్ ముల్కనూర్ ఎంపీటీసీ బొల్లంపల్లి రమేష్ కో ఆప్షన్ సభ్యులు గొల్లపల్లి లక్ష్మయ్య గుడి కందుల సమ్మయ్య తంగళ్ళపల్లి సమ్మయ్య మాడుగుల గోపి జాలి ప్రభాకర్ రెడ్డి, చాంద్ పాషా జక్కుల రాజు, తదితరగ్రామ ప్రజాప్రతినిధులు, యువకులు మహిళా సంఘ సభ్యులు గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎల్కతుర్తిలో ఘనంగా స్వతంత్ర వేడుకలు

## -ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన ఎంపీపీ మేకల స్వప్న

*ఎల్కతుర్తి, ఆగష్టు 15, ప్రభాతవార్త*

ఎల్కతుర్తి మండల కేంద్రం ఎంపీడీఓ ప్రభుత్వం కార్యాలయంలో ఎంపీపీ మేకల స్వప్న సొసైటీ బ్యాంక్‌లో రవీందర్ గౌడ్ సీఐ ఆఫీస్‌లో సీఐ శ్రీనివాస్ స్థానిక పోలీస్టేషన్‌లో ఎస్సై పరమేశ్ తహశీల్దార్‌కార్యాలయంలో తహశీల్దార్ రవీందర్ రెడ్డి, రైతు వేదికలో పోరి రవీందర్ రెడ్డి, ఆయా ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ ఆస్పత్రులలో అంగన్వాడీ సెంటర్లలో మహిళా సంఘంలో గ్రామపంచాయితీ ఆఫీసుల్లో ఆయా సర్పంచ్‌లు జాతీయ జెండా ఎగరవేసినారు. వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్రం కోం ఎందరో మహానుభావులు అసువులు భాసినారని వారి త్యాగఫలమే ఈ రోజు స్వతంత్ర వేడుకలు జరుపుకుంటున్నామన్నారు. స్వతంత్ర భారతదేశం కోసం భారతదేశం బాగుపడాలంటే ప్రతి ఒక్కరు దేశ అభివృద్ధి కోసం పాటుపడాలన్నారు. స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలవుతున్న సందర్భంగా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వజ్రోత్సవాలు ఘనంగా నిర్వహించుకుంటున్నామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తంగేడ నగేష్ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు రైల్వే బోర్డు మెంబర్ యేల్తూరీ స్వామి స్థానిక సర్పంచ్ కొమ్మిడి నిరంజన్ రెడ్డి సింగిల్ విండో వైస్ చైర్మన్ మునిగడప వేషాగిరి మండల పార్తీ అధ్యక్షులు గోడిశాల సమ్మయ్య గౌడ్ గోళ్లే మహేందర్ ఎంపీటీసీలు యశోద రాజేశ్వర్‌రావు భవాని దేవేందర్ రావు చెవుల కొమురయ్య బోడ అనూష బొంకూరి రజిత వేముల రజిని వెంకన్న మాజీ ఎంపీటీసీ పిట్టల మహేందర్ సోషల్ మీడియా మండల అధ్యక్షులు గుండేటి సతీష్ రైతు సమితి అధ్యక్షులు బ్యాంకు డైరెక్టర్లు పోచయ్య మహేందర్ రాజిరెడ్డి ఐలయ్య సమ్మయ్య మొదలగు డైరెక్టర్లు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా 76వ స్వాతంత్ర్య దినోత్స వేడుకలు

*కాశిబుగ్గ, ఆగష్టు 15, ప్రభాతవార్త*

ఆగస్టు 15స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఎంతో మంది వీరుల త్యాగ ఫలితంగా స్వాతంత్ర్యం సాధించి 75వ సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మహానీయులను స్మరిస్తూ వారి త్యాగాలు, పోరాట పటిమ నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమని ఇందులో భాగంగా సోమవారం కాశిబుగ్గలోని మహాత్మగాంధీ విగ్రమానికి జాతీయత ఉట్టిపడేలా మూడు రంగుల గజమాల రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి అహ్మద్ అయూబ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొల్లన రవి వేసి ఆ మహానుభావులను స్మరించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయూబ్ మాట్లాడతూ బానిస సంకేల్లు చేదించి ఎన్నో కలలు కన్న స్వాతంత్ర్యంసాదనలో అశువులు బాసిన స్వాతంత్రనయ సమరయోధులను స్మరిస్తూ వారికి నివాళులర్పించి స్వాతంత్ర్య ఫలాలు అన్ని వర్గాలకు చేరే విధంగా రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్‌కు విద్యా అందరి సొత్తు అని, ప్రతి ఒక్కరు చదవాలని ఆశయంతో ముందుకు సాగాలని ఆకాంక్షించిన మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ అఖండ భారత నిర్మాత సర్దార్ వల్లాభాయ్ పటేల్ మొదటి ప్రధాని చాచా నెహ్రూలను స్మరిస్తూ వారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గిన్నారం రాజు, జన్ను జీవన్ సందేలా లాజరస్, కొడం దినేష్, తజమ్ముల్, కిన్నెర రవి ఖలీల్, సీలీమ్, సాగార్ తదితరులు పాల్గొన్నారు.



# మెగాస్టార్ చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు

*ఖిలావరంగల్, ఆగష్టు 15, ప్రభాతవార్త*

75వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు, ఈ వారంలో జరగనున్న మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వారోత్సవాలను పురస్కరించుకొని అఖిలభారత చిరంజీవి ఫ్యాన్స్ ఉపాధ్యక్షులు కరాటే ప్రభాకర్ నివాసం వద్ద చిరు అభిమానుల మధ్య జాతీయ జెండా ఎగురవేసి వందన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అభిమానులతో కలిసి ఆయన నివాసం నుంచి వరంగల్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. దారి గుండా డీజేతో దేశభక్తి గీతాలతో నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి అభిమానులు పెద్ద సంఖ్యలో, చిరంజీవి ఫాన్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెడద వీరన్న, వరంగల్ జిల్లా రామ్ చరణ్ యువత అధ్యక్షులు బొక్క నిరంజన్ వరంగల్‌జిల్లా చిరంజీవి అధ్యక్షులు కొప్పుల సతీస్, సాయి ధరమ్ తేజ్ ఫాన్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాంపల్లి రవీందర్, వరుణ్ తేజ్ జిల్లా అధ్యక్షులు కట్కూరి వంశీ, హన్మకొండ జిల్లా చిరంజీవి ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షులు చీకటి సాంబయ్య, అల్లు అర్జున్ యువత అధ్యక్షులు రమేష్, రతన్ గౌడ్ చిరంజీవి ఫ్యాన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం అనిల్, బైరి శ్రీనివాస్ గౌడ్, అల్లు అర్జున్ ఫ్యాన్స్ టౌన్‌అధ్యక్షులు ఎండీ గౌస్, రాం చరణ్ అభిమానులు కాఫీ సురేష్ గౌడ్, మాజీ కార్పోరేటర్ బాసాని శ్రీనివాస్, రాయబారపు భాస్కర్ బింగి రాజేశ్వర్ అచ్చ సంపత్, ఏసీ రెడ్డి నరపభాకర్, నలువెల ఐలయనయ దేవేందర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం లింగన్న నజీర్, నాగరాజు, పెద్ద ఎత్తున మోగా ఫ్యామిలీ అభిమానులు పాల్గొన్నారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అఖిల భారత చిరంజీవి ఉపాధ్యక్షులు కరాటే ప్రభాకర్‌మాట్లాడుతూ ఎందరో మహానుభావులు త్యాగాలతో దేశ స్వతంత్రం వచ్చిందని అలాంటి పోరాట యోధుల గురించి మాట్లాడుకోవడం మన ధర్మమని వారిని ఈ సందర్భంగా వారిని గుర్తు చేసుకోవడం ప్రతి ఒక్క భారతీయుని బాధ్యత అన్నారు. ప్రతి సంవత్సరం నిర్వహించే విధంగా ఈ సారీ వారం రోజులు చిరంజీవి పేరున పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.






# జీడబ్ల్యూఎంసీ కార్యాలయంలో ఘనంగా వజ్రోత్సవ వేడుకలు

## -జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మేయర్ గుండు సుధారాణి

*వరంగల్, ఆగష్టు 15, ప్రభాతవార్త*

75వ భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా గ్రేటర్‌వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్‌లో నగర మేయర్ గుండు సుధారాణి ఆవిష్కరించిన



జాతీయ పతాకానికి కమీషనర్ ప్రావీణ్య కార్పోరేటర్లుమరుపల్ల రవి, ముష్కమల్ల అరుణ, బస్వరాజు శిరీష, పల్లం పద్మ, అదనపు కమీషనర్ అనిస్ ఉర్ రషీద్, బల్దియాలోని అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సాధనలో ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చి తమ సర్వస్వాన్ని త్యాగం చేసి దేశభక్తికి ప్రతీకగా నిలిచిన ఆనాటి నిస్వార్థ త్యాగమూర్తులకు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు శిరస్సువంచి శ్రద్ధాంజలి ఘటించారు. గత 8 సంవత్సరాలుగా ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రాష్ట్ర బడ్జెట్ నుంచి నగర అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తున్నారు. 75ఏండ్ల వజ్రోత్సవాల సందర్భంగా అడుగడుగునా దేశభక్తి భావన స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తి ప్రజలందరిలోమేల్కొలిపే విధంగా జీడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో 234 బృందాల ద్వారా 66డివిజన్‌లలోని 2లక్షల 40వేల గృహాలకు జాతీయ జెండాలు ప్రతి ఇంటికి అందించామని తెలిపారు. నగర అభివృద్ధికి సహాకారం అందిస్తున్న హన్మకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు, రాజవ్‌గాంధీ హన్మంతు, డాక్టర్ బి.గోపి నగరంలో శాంతి భద్రతలను కాపాడుతున్న నగర పోలీస్ కమీషనర్ డాక్టర్ తరుణ్ జోషి, పోలీస్ యంత్రాంగానికి, జిల్లా ఉన్నతాధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు, పాత్రికేయులకు ప్రతి ఒక్కరికి మరోసారిస్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# 38వ డివిజన్‌లో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

*ఖిలావరంగల్, ఆగష్టు 15, ప్రభాతవార్త*

భారత స్వతంత్ర వజ్రోత్సవం పురస్కరించుకొని 38వ డివిజన్ కార్పోరేటర్ బైరబోయిన ఉమా దామోదర్‌యాదవ్ ఆధ్వర్యంలో ఖిలావరంగల్ పడమర కోట చమాన్ వద్ద జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమంలో డివిజన్‌కు సంబంధించిన స్వతంత్ర సమర యోధులను అన్ని రకాల కుల పెద్దలను, రిటైర్డ్ ఎంప్లాయిస్‌ని, వృద్ధులను, ఆర్పీలు, ఓబీలు, ఏఎన్ఎంలు అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లును డివిజన్‌లో స్థానిక ముఖ్య కార్యకర్తలను, నాయకులను, కార్పోరేటర్ బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్ చేతుల మీదుగా వీరందరిని గౌరవించుకుంటూ సన్మానిచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇనుముల మల్లేశం, గజ్జల శ్యాం, తోటకూరి నర్సయ్య, సులగం వేణుగోపాల్, కాసుల ప్రతాప్ వడ్డేపల్లి భరత్ కొత్తపల్లి శ్రీనివాస్, రవీందర్, రావుల రాజేష్, బొల్లం కార్తీక్, కుక్కల రాజు, బేతి యుగందర్, ధర్మపురి ఓ ప్రకాష్, పెసరు నిఖిల్, బాలబోయిన కృష్ణ క్రాంత్, జిర్ర సురేష్, నలిగంటి నవీన్, ఈ కార్యక్రమంలో డివిజన్ స్థానికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివిజన్‌ప్రజలకు ప్రత్యేక స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



# జనగామ వార్త

## మార్కెట్ కమిటీ కార్యాలయంలో పతాకావిష్కరణ



**జనగామ టౌన్, ఆగస్టు15, ప్రభాతవార్త:** జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో 76వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సోమవారం మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బాల్దె విజయ సిద్దిలింగం కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన జాతీయపతాకాన్ని ఎగురవేశారు. ఈసందర్భంగా పలువురికి పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాల్దె సిద్దిలింగం, మార్కెట్ కమిటీ అధికారులు, డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**జనగామ జిల్లాకోర్టులో పతాకావిష్కరణ**

జనగామ జిల్లాకేంద్రంలోని కోర్టులో జనగామ జిల్లా ప్రిన్సిపల్ జడ్జి శైలజ జాతీయపతాకాన్ని ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో పబ్లిక్‌ప్రాసిక్యూటర్లు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రజిత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా విద్యార్థులు పలుసాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## పతాకావిష్కరణ చేసిన జిల్లాసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు శివకుమార్



**రఘునాథపల్లి, ఆగస్టు15, ప్రభాతవార్త:** రఘునాథపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామసర్పంచ్, జిల్లాసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పోకల శివకుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ముఖ్యఅతిథి జడ్పీటీసీ బొల్లంఅజిత్‌కర్,ఎంపీటీసీ పేర్ని ఉషరవి గ్రామపంచాయతీ కార్మికులకు బట్టలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి సంతోష్, ఉపసర్పంచ్ యాదరాములు, వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఎంపిడివోగా ఎంపిడివో కృష్ణప్రసాద్

**దుగ్గొండి, ఆగస్టు 15, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని ఉత్తమ సేవలు అందించిన అధికారులకు అవార్డులు ప్రశంసా పత్రాలు ఇస్తూ ప్రోత్సహిస్తుంది. దుగ్గొండి ఎంపిడివోగా గోల్కొండ కృష్ణప్రసాద్ పనిచేస్తున్న మండలంలో వివిధ భాగాల్లో ఉత్తమ సేవలు అందించినందుకు గాను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. మండలంలో పకృతి వనాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు. మండలంలోని పోనకల్ గ్రామపంచాయతీ ఆదర్శ పంచాయతీగా ఎంపిక కాగా కలెక్టర్‌నుండి ప్రశంస పత్రాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బొమ్మగాని ఊర్మిళ వెంకటేశ్వర్లు ఎంపిడివో కృష్ణప్రసాద్‌ను పలువురు అభినందించారు.



# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జనగామ, ఆగస్టు15, ప్రభాతవార్త:** జనగామ జిల్లాకేంద్రంలో మేముసైతం ఫౌండేషన్ కార్యాలయం నందు 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా మేముసైతం ఫౌండేషన్ గౌరవ అధ్యక్షురాలు, జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షురాలు చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి పాల్గొని జెండాఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు చిట్ల ఉపేందర్‌రెడ్డి, జేఏసీ కన్వీనర్ మంగళపల్లిరాజు, అబ్బాస్, క్లైక్వాండో అకాడమి మాస్టర్ అబ్బాస్, టీజీవీపీ జిల్లా అధ్యక్షుడు గన్నుకార్తీక్, వీఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండ్ర ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.

**-స్టేషన్‌ఘన్‌పూర్‌లో..:**

స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య జెండా ఆవిష్కరించి జెండా వందనం చేశారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎమ్మెల్యే సమక్షంలో చైర్మన్ గుజ్జరి రాజు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. బస్టాండ్ వద్ద జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి జాతీయపతాకాన్ని ఎగురవేశారు. అలాగే గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు తాటికొండ సురేష్‌కుమార్, మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్ జాతీయజెండాను ఎగురవేశారు. ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ రఘుచందర్, స్థానిక పోలీసుస్టేషన్‌లో సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు జుకుకుంట్ల శిరీష్‌రెడ్డి,మోడల్ కాలనీలో టీపీసీసీ కార్యదర్శి చేపూరి వినోద్‌జెండా ఆవిష్కరణ చేసి వందన సమర్పణ చేశారు.

**- లింగాలఘణపురంలో..:**

లింగాలఘణపురం మండలకేంద్రంలో సోమవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు బస్వగాని శ్రీనివాస్, బొల్లంపల్లి నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

**- కొడకండ్లలో..:**

మండలకేంద్రంలోని పాకాల, రామవరం గ్రామాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఎంపీడీవో సురేంద్రనాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, శ్రీలేఖ, మధుసూదన్, మండల శిరీష, ఏపీవోనరిగె కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు. అలాగే తెరాస మండలపార్టీ అధ్యక్షుడు సిందెరామోజి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్థానిక రైతు సేవా సహకార సంఘం కార్యాలయంలో డీసీసీబీ వైస్‌చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఈజీఎస్ కౌన్సిల్ సభ్యులు అందెయాకయ్య, జడ్పీటీసీ కేలోతు సత్తెమ్మ భిక్షపతి, ఎంపీపీ ధరావత్ జ్యోతి, రైతుబంధు అధ్యక్షుల తదితరులు పాల్గొన్నారు.

**-జఫర్‌గడ్‌లో..:**

76వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలో పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ బి.మాధవగౌడ్, ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ సుదర్శన్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ స్వప్న, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏవో దీప్తి, కోఆపరేటివ్ బ్యాంకులో పీఏసీఎస్ చైర్మన్ కరుణాకర్‌రావు తదితర ప్రాంతాలలోజాతీయ పతాకాలను ఘనంగా ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు.

**- రఘునాథపల్లిలో..:**

76వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ వీరేందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మేకల వరలక్ష్మీ నరేందర్, తహసీల్దార్ కార్యాలయంలో మహ్మద్ అన్వర్, రూరల్ సర్కిల్ పోలీస్ కార్యాలయంలో సీఐ వినయ్‌కుమార్ జాతీయజెండాలను ఆవిష్కరించారు. అలాగే ఆయా గ్రామాలలో సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు,అధికారులు జాతీయ పతాకాలను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీచేశారు.











## సిద్దేశ్వరాలయంలో ఘనంగా పూజలు

**బచ్చన్నపేట, ఆగస్టు15, ప్రభాతవార్త:** మండలంలోని కొడ్వటూరు సిద్దేశ్వరాలయంలో సోమవారం ఘనంగా పూజలు నిర్వహించారు. శివునికి అత్యంత ప్రీతికరమైన సోమవారం దానికి తోడు శ్రావణమాసం కావడంతో ఆలయంలో పుట్టు శివలింగానికి భక్తులు అభిషేకాలు, అర్చనలు చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి వంశీ, ఆలయ ప్రధాన అర్చకులు ఓంనమశ్శివాయ, సిబ్బంది చల్ల రాజేందర్‌రెడ్డి, మధు,క్రాంతి, భాను, ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.



## మృతుడికుటుంబాన్ని పరామర్శించిన కడియం



**స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు15, ప్రభాతవార్త:** మండలంలోని చాగల్లు గ్రామ ఉపసర్పంచ్ పొన్నబోయిన రవికుమార్ శనివారం రాత్రి అనారోగ్యం కారణంతో మృతిచెందాడు. ఈ మేరకు సోమవారం మాజీ ఉపముఖ్యమంత్రి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా వారి కుటుంబాన్ని అన్నివిధాలుగా ఆదుకుంటామని అని ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో చాగల్లు సర్పంచ్ పోగుల సారంగపాని, బెలిదె వెంకన్న, చింతకుంట్ల నరేందర్‌రెడ్డి, అన్నెపు కుమార్, కూనరాజు, బూర్ల యాకయ్య, రాజేష్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి వైస్ ఎంపీపీ ఆర్థికసాయం



**స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు15, ప్రభాతవార్త:** మండలంలోని తాటికొండ గ్రామంలో సోమవారం సర్పంచ్ చల్లా ఉమాసుధీర్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం గ్రామపంచాయతీ సిబ్బందికి బట్టలు పంపిణీ చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త ఆసరా పింఛన్లు వచ్చేనెల నుంచి వస్తాయని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చల్లాసుధీర్‌రెడ్డి, ఉపసర్పంచ్ మారపాక రాములు, వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## మండలాల్లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**కాటారం, ఆగస్టు 15, ప్రభాతవార్త**

కాటారం సబ్ డివిజన్ పరిధిలోని కాటారం, మల్హర్‌రావు, మహాముత్తారం, మహదేవపూర్ మరియు పలిమెల మండలాల్లో సోమవారం 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జాతీయ పతాకాలను ఎగుర వేసి సంబరాలను నిర్వహించుకొన్నారు. కాటారం మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో తోట రాధమ్మ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి పంతకాని సమ్మయ్య, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ తిప్పర్తి శ్రీనివాస రావు, పోలీస్ స్టేషన్‌లలో పోలీసు అధికారులు, సింగిల్ విండో కార్యాలయంలో ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి, ఆయా ప్రభుత్వ కారాలయాల్లో ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, టిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలలో పార్టీ మండల అధ్యక్షులు తోట జనార్ధన్, బొమ్మన భాస్కర్ రెడ్డి, వేమునూరి ప్రభాకర్ రెడ్డి, గ్రామాలల్లో గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు. తదితరులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సమావేశాలను నిర్వహించుకున్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. అదేవిధంగా ఆయా మండలాలల్లో సర్పంచ్‌లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్మికులు, యూత్ నాయకులు తదితరులు జెండా వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈకార్యక్రమాలల్లో ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, అధికారులు, సర్పంచ్‌లు, యువజన సంఘాల నాయకులు, కార్మికులు, బ్యాంకు అధికారులు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**మహాముత్తారంలో**

75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా మహాముత్తారం సర్పంచ్ మండల లతా-రాజిరెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ గావించారు. స్వతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా మహాముత్తారం గ్రామ పంచాయతీలో జరిగిన క్రీడలలో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో వారితో పాటు ఉపసర్పంచ్ వేముల మధూకర్, ఎంపిటీసీ శ్రీపతి సురేష్, మండల రైతు కమీటీ కన్వీనర్ మండల రాజిరెడ్డి, ఎంపిపి రత్నం సుబద్ర, జెడ్పీటీసీ ఎల్.శారధ, కో-ఆప్షన్ సభ్యుడు ఎండి నజీర్‌ఖాన్, ఎంపిడిఓ ఏలేశ్వరం రవీంద్రానాథ్, పంచాయతీ కార్యదర్శి మల్లిఖార్జున్, వార్డు సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**-తహశీల్దార్ కార్యాలయంలో..**

మహాముత్తారం మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని తహశీల్దార్ పాలకుర్తి మాధవి జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసు సిబ్బంది జాతీయ జెండాకు గౌరవ వందనం ఏర్పాట్లను చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యాలయ సిబ్బంది, హజరైన ప్రజాప్రతినిధులకు మరియు ఇతరులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**-ములుగుపల్లిలో..**

మహాముత్తారం మండలంలోని ములుగుపల్లి గ్రామ పంచాయతీలో సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ 75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ మీనా-బాపు, ఎంపిటీసీ, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, మహిళా సంఘాలు, గ్రామ ప్రజలు, యూత్ సభ్యులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

**ధన్వాడలో**

75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతనం తీపి పంపకాలు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ యూత్ మంథని నియోజకవర్గ అధ్యక్షుడు భూపెల్లి రాజు, గ్రామశాఖ అధ్యక్షుడు దేవేందర్, యూత్ అధ్యక్షుడు బోడ ఏడుకొండలు, పిఏసిఎస్ మాజీ ఛైర్మన్ తుల్సెగారి శంకరయ్య, జంగిలి రమేష్, సుధాకర్, సురేష్, వర్మ, తిరుపతి, శ్రీను, రాహూల్ తదితరులు పాల్గొన్నారు.











## వజ్రోత్సవాలతో దేశ ఐక్యత అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు

**దేశ ఐక్యతను ఏకతాటిపైకి తెచ్చిన ఘనత నరేంద్రమోదీకే దక్కుతుంది... 75 వసంతాల వజ్రోత్సవాలు దేశ ప్రజలు సగర్వంగా నిర్వహించారు... బండి సంజయ్ సారధ్యంలో రాష్ట్రంలో బీజేపి అధికారంలోకి వస్తుంది... వరంల్ తూర్పు బీజేపి కుసుమ సతీష్ బాబు**




**వరంగల్, ఆగష్టు 15, ప్రభాతవార్త**

భారత దేశ ప్రజలను 75 వసంతాల వజ్రోత్సవాల సందర్భంగా ఐకమత్యంతో ఏకతాటిపైకి తెచ్చిన ఘనత మన దేశ ప్రియతమ ప్రధాని నరేంద్రమోడీకే దక్కుతుందని వరంగల్ తూర్పు బీజేపి ఇంచార్జ్ కుసుమ సతీష్ బాబు పేర్కొన్నారు. వజ్రోత్సవాల్లో భాగంగా సోమవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నగరంలోని పలు చోట్ల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వజ్రోత్సవాలు ప్రతి ఒక్క భారతీయుడు సగర్వంగా కులమత వర్గ బేధాలకు అతీతంగా నిర్వహించడం దేశ ఐక్యతను చాటుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై, కార్మిక కర్షకులు వాహనాలపై జాతీయ జెండాను భక్తితో చేతిలో పట్టుకుని తిరిగే వాతావరణం వచ్చిందంటే కేవలం ప్రధాని నరేంద్ర మోడీ గొప్పతనం అన్నారు. నరేంద్ర మోడీ పాలనలో భారతదేశం మరిన్ని అద్భుత కార్యాలు విజయవంతం చేయాలంటే పార్టీలకు వర్గాలకు అతీతంగా నరేంద్ర మోడీ ని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీలు రాజకీయాలు శాశ్వతం కాదని దేశం అభివృద్ధి సముష్టి ఐక్యత కోసం దేశ యువత ఆలోచించాలని అప్పుడే భారతదేశం అంతర్జాతీయంగా మందంజలో ఉంటుందన్నాఆరు.

### బండి సంజయ్‌యాత్రపై దాడిని ఖండిస్తున్నాం...

ప్రజాస్వామ్యం దేశంలో హక్కులను అభిమతాన్ని తెలియజేసే అధికారం అందరికీ ఉందని వరంగల్ తూర్పు బీజేపి ఇంచార్జ్ కుసుమసతీష్ బాబు అన్నారు. సోమవారం తెలంగాణ బీజేపి రథసారథి కరీంనగర్ ఎంపీ బండిసంజయ్ చేస్తున్న ప్రజా సంగ్రామ యాత్రలో పాల్గొ అనంతరం ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ టీఆర్ఎస్ గుండాలు చేసిన దాడిని రాష్ట్ర ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. ప్రతిపక్షంలో ఉన్నపుడు టీఆర్ఎస్ కూడా ర్యాలీలు ధర్నాలు నిరసనలు తెలిపిన సంగతి మరిచిపోవద్దని, కేంద్రంలో బీజేపి ఆధికారంలో ఉందని కేసీఆర్ డిల్లీలో చేసిన నిరసనను అడ్డుకోలేదని గుర్తు చేశారు.

# తిమ్మరాయినిపహాడ్ అంగన్వాడి ఆయకు ఉత్తమ అవార్డు

**చెన్నారావుపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త**

మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామంలోని అంగన్వాడి మూడవ సెంటర్‌లో ఆయాగా పని చేస్తున్న మంద శాంతమ్మ జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డుకు ఎంపికైంది. ఈ మేరకు 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ గోపి చేతుల మీదుగా అవార్డు అందుకుంది. అవార్డు అందుకున్న ఆయాను అంగన్వాడి టీచర్‌తో పాటు గ్రామస్తులు అభినందించారు.

**ఉత్తమ గ్రామపంచాయతీగా ఖాదర్‌పేట....**

మండంలోని ఖాదర్‌పేట గ్రామపంచాయతీ రెండో సారి ఉత్తమ గ్రామంగా ఎంపికైంది. ఈ మేరకు గ్రామసర్పంచ్ అనుముల కుమారస్వామి పంచాయతీ కార్యదర్శి వీరన్నలు జిల్లా కలెక్టర్ గోపి, జిల్లా పరిషత్ ఛైర్మన్ గండ్ర జ్యోతిల చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. రెండో సారి ఉత్తమ గ్రామంగా ఎంపిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.



# ఘనంగా గణతంత్ర్య దినోత్సవ వేడుకలు

**నడికూడ,ప్రభాతవార్త:**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నడికూడ మండలంలో ఘనంగా జరిగాయి.తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో మహేందర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు డిప్యూటి తహశీల్దార్ సిబ్బంది పాల్గొన్నారు,మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి మచ్చ అనసూర్య జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్ వివిద గ్రామాల ఎంపిటిసి సభ్యులు సిబ్బంది పాల్లొన్నారు.అలాగే మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో పాఠశాలల్లో అంగన్వాడి సెంటర్లలో రైతు భవన్ ,పార్టీ కార్యాలయాల్లో మరియు మండలంలోని గ్రామాల్లో గ్రామ పంచాయతీ ఆవరణంలో గ్రామ సర్పంచ్‌లు జాతీయ పతాకాన్ని ఎగురవేసి వేడుకలు జరుపుకున్నారు.చెరువు కట్ట వద్ద నడికూడ సర్పంచ్ ఆద్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమాలకు జెడ్పీటిసి కోడెపాక సుమలత,నడికూడ సర్పంచ్ ఊర రవిందర్‌రావు,ఎంపిటిసి అప్పం చేరాలు,పాలకవర్గం,టీఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షుడు దుర్శెట్టి చందు,పార్టీల మండల నాయకులు,రైతు గ్రామ కోఆర్డినేటర్ నారగాని అయిలయ్య,ఏఈఓ రాకేష్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ఆసక్తితో చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు



మొగుళ్లపల్లి ఏస్ఐ జె.శ్రీధర్

**మొగుళ్ళపల్లి, ఆగష్టు 15, ప్రభాతవార్త**

ఆసక్తి ఉన్న రంగాలను ఎంచుకుని చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని ఏస్ఐ జే.శ్రీదర్ విద్యార్దులు సూచించారు.మండలంలోని పిడిసిల్లా ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఎస్ఐ ముఖ్యఅతిదిగా హాజరయ్యారు. భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకొని నైనకంటి రంగారెడ్డి జ్ఞాపకార్దం విద్యార్దులకు ఆటల పోటిలు నిర్వహించగాఆటల్లో గెలుపోందిన విద్యార్దులకు బహుమతులు అందజేశారు. అలాగే గత సంవత్సరం పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బింగి లావణ్య,కదుర్ల శ్రావణి అనే విద్యార్దులకు 2016 రూపాయల నగదు,ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.ఈ సందర్బంగా ఏస్ఐ మాట్లాడుతూ.. విద్యార్దులను ప్రోత్సాహించాలనే ఉద్దేశ్యంతో గ్రామ సర్పంచ్ నైనకంటి ప్రభాకర్ రెడ్డి,వారి తండ్రి జ్ఞాపకార్దం చేస్తున్న సామాజిక సేవ కార్యక్రమాలు పలువురికి ఆదర్శనియన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వారు ఎంతో మంది ఉన్నత స్దాయిలో ఉన్నారని,నిపుణులైన ఉపాద్యాయులు చేప్పే పాఠాలు శ్రద్దగా విని ఆత్మ విశ్వాసంతో చదివితే భవిష్యత్తులో విజయాలు సోంతమవుతాయన్నారు.పదవ తరగతి టాపర్స్‌కి ఏస్ఐ తన వంతుగా ఇద్దరు విద్యార్దులకు 500 చోప్పున నగదును అందజేసి అబినందించారు. ఈ కార్యక్రమంలో ప్రాధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఎంపిటిసి దండ వెంకటేశ్వర రెడ్డి ,పాఠశాల ఉపాద్యాయులు, విద్యార్దులు పాల్గోన్నారు.

## చెరువుల వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**మొగుళ్ళపల్లి, ఆగష్టు 15, ప్రభాతవార్త**

మండలంలోని వేములపల్లి గ్రామంలో (అమృత సరోవర్)చెరువు వద్ద స్వాతంత్ర్య సమరయోదులచే జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.గ్రామంలో మువ్వన్నెల జెండాలతో వాడవాడల పెద్ద ఎత్తున ర్యాలీ తీసి,గాంధీ,అంబేద్కర్ విగ్రహలకు పులామాల వేసి,మహనీయుల పోరాటాలను గుర్తుచేసుకున్నారు. అలనాటి స్వాతంత్ర్య పోరాట ఘట్టాలను సమరయోదులు యువతి, యువకులకు తేలియజేశారు.ఈ సందర్బంగా సర్పంచ్ బెల్లంకొండ మాదవిశ్యామ్ సురెందర్ రెడ్డి దంపతులను గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్వాతంత్ర్య సమరయోదులు బోద్దిరెడ్డి నరసింహరెడ్డి, బోద్దిరెడ్డి సుదిష్ణమ్మ, విజయ్మ, తిప్పరవేణి మల్లమ్మ, పెంటకోమురమ్మ, గ్రామస్తులు పాల్గోన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**టేకుమట్ల, ఆగస్టు 15, ప్రభాతవార్త**

భారతదేశానికి స్వాతంత్ర్య సిద్ధించి 75 సంవత్సరాలు పురస్కరించుకున్న సందర్భంగా మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో తాహశీల్దార్ వై రామారావు పోలీస్‌స్టేషన్లో ఎస్సై తమాషారెడ్డి, మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి ఆయా గ్రామ పంచాయితీలలో పంచాయితీ కార్యదర్శులు సర్పంచులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా భారతదేశమంతటా వజ్రోత్సవాల సంబరాలు జరుపుకుంటున్నారు, ఈ యొక్క వజ్రోత్సవాల సందర్భంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలలో, మండలంలోని అన్ని యువజన సంఘాలు మహిళా సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ నెల 22 వరకు ఉంటాయని, భారతదేశంలో తెల్ల దొరల పరిపాలన అంతముంచిన కోసం ఎందరో స్వతంత్ర్యం కోసం పోరాడిన ఆమరవీళ్ళ తాగబలతను ఈ రోజు మనం చూస్తున్న దేశ స్వాతత్ర్యం అని ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి. జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, ఎంపిడివో అనిత, ఎంపిఓ రాంప్రసాద్ రావు ఎంజిఎన్ఆర్ఈడిఎస్ ఏపివో మాధవి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్, ఆయా శాఖల ప్రభుత్వ అధికారులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆయా గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## ఓడిపిఎంఎస్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ

**వరంగల్, ఆగష్టు 15, ప్రభాతవార్త**

75 వసంతాల భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఓరుగల్లు జిల్లా సహకార మార్కెటింగ్ సంఘం వరంగల్ సూపర్ బజార్ ఆవరణలోని సంఘ పరిపాలన కార్యాలయంలో సంఘం అధ్యక్షులు గుగులోతు రామస్వామి నాయక్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్స్ పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు చూపిన మార్గంలో నడుస్తు వారి ఆశయాలను పునరంకితం అవుతూ, ఒడిసిఎంఎస్ ప్రగతి పథంలో నడిపేందుకు శాయ శక్తుల కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కల్పలత సూపర్ బజార్ అధ్యక్షులు వర్ధమాన్ జనార్ధన్, ఉపాధ్యక్షులు ఎండీ షఫీ అహ్మద్, పాలక వర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి,అయిలయ్య దానం, సంఘ బిజినెస్ మేనేజర్ జి.రవీంద్ర బాబు, సంఘ సిబ్బంది టి.కిరణ్ కుమార్, టి.కొమురయ్య పీ.రవీందర్, ఎ. సంతోష్, ఎండీ అహ్మద్ పాషా, వెంకటేశ్వర్లు, కమలోద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**మొగుళ్ళపల్లి, ఆగష్టు 15, ప్రభాతవార్త**

మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి.మువ్వన్నెల జెండా రెపరెపలాడింది.తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుమన్,ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి యారసుజాత సంజీవ రెడ్డి,పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ సంపెల్లి నరసింగరావు,పోలీస్ స్టేషన్లో ఎస్ఐ జే.శ్రీదర్,పిహెచ్‌సిలో వైద్యాదికారి డా.బి.జయపాల్,గ్రామ పంచాయితి కార్యాలయంలో సర్పంచ్ మోటే దర్మరావు, ఐకెపి కార్యాలయంలో మండల సమైఖ్య అద్యక్షురాలు బి.మంజుల, ఎంఈఓకార్యాలయంలో ఎంఈఓ ప్రభాకర్,మెడల్ స్కూల్‌లో ప్రిన్స్‌పాల్ హైమావతి, కేజివిబి స్కూల్‌లో ప్రిన్స్‌పాల్ శైలజ, టిఆర్ఎస్ పార్టీ కార్యలయంలో మండల పార్టీ అద్యక్షుడు బలుగురి తిరుపతి రావు,బిజెపి పార్టీ కార్యలయంలో మండల పార్టీ అద్యక్షుడు చెవ్వ శేషగిరి,ఆయా గ్రామ పంచాయితీలలో సర్పంచులు, వివిద సంఘాల ఆద్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య పోరాట స్పూర్తి ప్రజలందరిలో మేల్కొలిపే విదంగా స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకలను ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని ఎంపిపి యార సూజాత సంజీవ రెడ్డి,జెడ్పిటిసి జోరుకసదయ్య తెలిపారు.



### ఆర్ఐకి సన్మానం

మండలానికి వచ్చిన అనతి కాలంలోనే ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన ఆర్ఐ సురేందర్ రెడ్డి ని మండల ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు.ఈ వేడుకల్లో వైస్ ఎంపిపి రాజేశ్వరావు. ఎంపిటిసిలు ఎర్రబెల్లి వనితపున్నంచందర్‌రావు, దండె వెంకటేశ్వర రెడ్డి, ఎంపిడివో కృష్ణవేణి,ఆర్ఐ సురెందర్ రెడ్డి, ఎంపివో శ్రీనివాసరావు, అదికారులు, నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## ఘణంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**భూపాలపల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మేదరి సంఘం ఆధ్వర్యంలో సోమవారం 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఘనంగా నిర్వహించుకున్నారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని జిల్లా అధ్యక్షుడు గైని రమేష్ ఆవిష్కరింపజేశారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకుని తీపి పంపకాలు చేసుకున్నారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు గైని రమేష్, ప్రధాన కార్యదర్శి పెద్ది పృధ్వీ, కోశాధికారి పర్ల రమేష్, వర్కింగ్ ప్రసిడెంట్ పిల్లి రాయలింగు తదితరులు మాట్లాడుతూ.. నేటి స్వేచ్ఛావాయువుకు కారకులైన ఎందరో మహనుభావుల త్యాగాలను స్మరించుకుంటూ, భావి భారతం మరింత అభివృద్ధి దిశలో సాగాలని కోరారు. అనంతరం జిల్లా కమిటీ, మండల కమీటీల బలోపేతం మరియు కమ్యూనిటీ భవనాల మంజూరు తదితర విషయాలపై చర్చించుకొని, సెప్టెంబర్ 4వ తేదీన జిల్లా కమీటీ పూర్తి స్థాయి కార్యవర్గంతో పాటు అనుబంధ సంఘాలైన ఉద్యోగ, రాజకీయ, యువజన, మహిళా విభాగాల కమిటీలను ఏర్పాటు చేసుకొనుటకు అందరీ సభ్యుల సమక్షంలో తీర్మాణం చేసుకున్నారు. ఈకార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రేపాల లస్మయ్య, భూపాలపల్లి, కాటారం, గణపురం మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు గైని చంద్రశేఖర్, పాడి రాజయ్య, చందా ప్రసాద్, మసున సంపత్, మధిర రమేష్, పాడి రమేష్, రేపాల రాజేశ్వర్, రేపాల రాజయ్య, కూచనపల్లి రాజయ్య, చందా రాజేందర్, వలిపిరెడ్డి చంద్రశేఖర్, వలిపిరెడ్డి రాకేష్, చిలువేరు శ్రీధర్, దీకొండ నరేందర్, పాడి మల్లయ్య, కూచనపల్లి శ్రీధర్, పాడి రాజేందర్, మహిళా నాయకురాళ్లు రేపాల గట్టమ్మ, రేపాల వెంకటమ్మ, పాడి సరోజన తదితరులు పాల్గొన్నారు.

### చిట్యాలలో

75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రయివేటు, వివిధ పార్టీల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఆవిష్కరించి జాతీయతను చాటారు. తాసీల్దార్ కార్యాలయంలో తాసీల్దార్ వేణుగోపాల్, పోలీస్ కార్యాలయంలో సిఐ పులి వెంకట్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి దావు వినోద, సివిల్ ఆసుపత్రిలో సూపరిండెంట్ డా.తిరుపతి, సాంఘీక సంక్షేమ ఆశ్రమ జూనియర్ కళశాలలో ప్రిన్సిపాల్(డిసిఓ) గోల్కొండ భిక్షపతి, కస్తూరిభా గాంధీ కళశాలలో సుమలత, మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ శేఖర్, కాకతీయ హైస్కూల్‌లో కరస్పాండెంట్ రాజ్ మోహమోద్, ఐకేపి కార్యాలయంలో ఏపిఎం మంజుల, వెటర్నరీ ఆసుపత్రిలో ఏడి కుమారస్వామి, వ్యవసాయ మార్కెట్‌లో సూపర్‌వైజర్ శేఖర్, పిఏసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, గ్రామ పంచాయతీలో ఇంచార్జ్ సర్పంచ్ పుల్ల రజిత జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను మండల అధ్యక్షుడు మల్లయ్య, బిజేపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకుడు రాజ్ కుమార్, సివిల్ సప్లై గోడాంలో ఇంచార్జ్ గంగాధరి రాజు, మండలంలోని గ్రామ పంచాయతీలలో సర్పంచ్‌లు జాతీయ జెండాలను ఆవిష్కరించి జాతీయతను చాటారు. ముఖ్య అతిథులుగా ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి, జెడ్పీటీసీ గొర్రె సాగర్‌లు హజరయ్యారు.







# మురిసిన మువ్వన్నెల జెండా

## - గ్రామంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

*మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 15, ప్రభాతవార్త:*

భారత స్వతంత్ర్య వేడుకలను మహబూబాబాద్ మండలంలోని వివిధ గ్రామాలలో గ్రామ పంచాయితీ, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో సోమవారం జరిగిన వేడుకల్లో మువ్వన్నెల జెండాను సర్పంచులు, ఆయా శాఖల అధికారులు ఎగురవేశారు. అలాగే రెడ్యాల గ్రామంలో సర్పంచ్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి గ్రామ పంచాయితీ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేసి అనంతరం ఆయన మాట్లాడుతూ ఆనాడు బ్రిటిష్ వారు మన దేశానికి వ్యాపారం చేసుకోవడానికి వచ్చి మన సంపదను చూసి మనల్ని దోచుకోవడానికి తన సైన్యంతో 200 సం॥ల పాటు ఇబ్బందులకు గురి చేశారని అందుకే మనం వారిపై పోరాడి ఎందరో మహానుభావుల ప్రాణాలను సైతం పణంగా పెట్టి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చుకోవడం జరిగిందన్నారు. గ్రామంలో పిల్లల విద్యాబోధన కోసం తన తల్లి వెన్నం సరోజిని దేవి జ్ఞాపకార్థంగా వెన్నం రాఘవేందర్ రెడ్డి సహకారంతో వెన్నం శ్రీకాంత్ రెడ్డి, వెన్నం విజయ్ కాంత్ రెడ్డి, నూతన తరగతుల నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సోలం రత్నమ్మ, వార్డు సభ్యులు భిక్షం, లింగమ్మ, వెంకట నర్సయ్య, సూరయ్య, ఎల్లమ్మ, కిరణ్, మా అసోసియేషన్ అధ్యక్షులు బొద్దుపల్లి ఉపేందర్, నర్సింగ్ శ్రీనివాస్, సామ రాజవర్ధన్ రెడ్డి, అంబాల శివకుమార్, వెంకటయ్య, మల్లయ్య, పంచాయితీ కార్యదర్శి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

**........ కార్పెంటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో**

జిల్లా కేంద్రంలోని కార్పెంటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 75వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు కాశనబోయిన శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు ఫయాజ్ అలీ, సతీష్, ఖాజా, శేఖర్, సిబ్బంది, తదితరులు ఉన్నారు.



# స్వాతంత్రోద్యమంలో కమ్యూనిస్టులు త్యాగాలే కీలకం

## - సిపిఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్

*మహబూబాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:*

దేశ చరిత్రలో ఒక ఉజ్వల సంఘటనగా నిలిచిన స్వాతంత్రోద్యమంలో కమ్యూనిస్టులు కీలక పాత్ర పోషించారని నిజమైన దేశభక్తులమని ప్రచారం చేసుకుంటున్న ఆర్ఎస్ఎస్, హిందూతత్వ సంస్థ గాని, జాతీయోద్యమంలో ఎటువంటి పాత్ర పోషించలేదని సిపిఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాయంలో మాట్లాడుతూ బ్రిటిష్ వారితో కుమ్మక్కై స్వాతంత్ర్య పోరాటాన్ని నీరు గార్చే పాత్ర పోషించిన నీచచరిత్రను మూటకట్టుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గుణగంటి రాజన్న, ఆకుల రాజు, అల్వాల వీరయ్య, సూర్నపు సోమయ్య, సమ్మెట రాజమౌళి, కేలోతు సాయి, కుమ్మరికుంట్ల నాగన్న, యనమల కిరణ్, యమగాని వెంకన్న, నల్లపు సుధాకర్, చింతల భిక్షపతి,పాల్గొన్నారు.




# అంగరంగ వైభవంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడకలు

*మరిపెడ, ఆగస్టు 15, ప్రభాతవార్త:*

మున్సిపాలిటీ కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాలలో సోమవారం 75 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు మహాత్మా గాంధీ, నెహ్రూ, సరస్వతీ దేవి వివిధ వేషధారణలో అలరించారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు సింధూర కుమారి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిపి గుగులోతు అరుణ, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ పిల్లి రాంప్రసాద్, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలో సొసైటీ చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి, ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రంలో డా॥ రవి, ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపివో శిరీష, పోలీస్ స్టేషన్లో సిఐ సాగర్, మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో వ్యవసాయ అధికారి బోడ వీరాసింగ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్‌రావు, ఎంపీటీసీ తేజావత్ శారదా రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



# నా జీవితం ప్రజా సేవకే అంకితం

*మరిపెడ, ఆగస్టు 15, ప్రభాతవార్త:*

నా జీవితం ప్రజా సేవకే అంకితమని మాజీ ఓడీసిఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపాలిటీ కేంద్రంలోని తన నివాస గృహంలో అభిమానులు, ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, టీఆర్ఎస్ కార్యకర్తలు, తన పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలందరూ భారీ కేక్ కట్‌చేసి గజమాలతో సత్కరించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని మున్సిపాలిటీ కేంద్రంలోని సీతారాంపురం ప్రభుత్వ పాఠశాలకు 17వేల రూపాయలతో సౌండ్ సిస్టమ్‌ను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన మధుర స్మృతులను నెమరువేసుకోవడంతో పాటు భవిష్యత్తు రూపురేఖలు తీర్చిదిద్దుటకు పుట్టినరోజు ఒక ప్రత్యేకమైన సందర్భమన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలన్న సంకల్పం మరింత పెరిగిందన్నారు.



# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

*బయ్యారం, ఆగస్టు 15, ప్రభాతవార్త:*

మండలంలో 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిపి చేపూరి మౌనిక త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. జెండా కార్యక్రమంలో వైస్ ఎంపిపి తాతా గణేష్, ఎంపీటీసి శైలజా ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ ధనసరి కోటమ్మ, ఉపసర్పంచ్ వీరబోయిన కవిత, ఎంపీడీవో చలపతిరావు, తహశీల్ధార్ రమేష్‌తో పాటు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. బయ్యారం పోలీస్ స్టేషన్‌లో సిఐ బాలాజీ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రమాదేవి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఇంకా సొసైటీ కార్యాలయం, ఫారెస్టు కార్యాలయం, మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో, మండల కేంద్రంలోని విశ్వజ్యోతి విద్యాలయంలో పాఠశాల ప్రిన్సిపాల్ మద్దినేని గుట్టయ్య జెండా ఎగురవేశారు. గంధంపల్లి సబ్‌స్టేషన్ ప్రభుత్వ ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కూడా 75 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఎంపీటీసి మోహన్ ఆధ్వర్యంలో బస్టాండు సెంటర్‌లో, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు కంబాల ముసలయ్య ఆధ్వర్యంలో గాంధీ సెంటర్‌లో వేడుకలు జరిపారు.



# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

*తొర్రూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త:*

శాంతిమార్గం వైపు ప్రతి ఒక్కరు ప్రయాణం చేసినప్పుడే భవిష్యత్తు బాగుంటుందని ఆ దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సివిల్ జడ్జి రాజ్‌కుమార్ అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని కోర్టు ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ 75వ స్వాతంత్ర్యం ఆనాడు ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగానే ఏర్పడిందన్నారు. రాజ్యాంగ పరమైన హక్కులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రమేష్, డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పీ రఘు, స్థానిక పోలీస్ స్టేషన్లో సిఐ సత్యనారాయణ, మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ రాంచంద్రయ్య, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిపి తూర్పాటి చిన్న అంజయ్య పిఎసిఎస్ కార్యాలయంలో పిఎసిఎస్ చైర్మన్ తక్కిరాల హరిప్రసాద్, మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఏజిపి ప్రవీణ్ రాజ్, న్యాయవాదులు బండపెల్లి వెంకన్న, వల్లపు మహేష్, మధుసుధన్, రఘురాంరెడ్డి, లాలు, శ్రీనివాస్, పాల్గొన్నారు.



# జాతీయనాయకుల వేషధారణలతో అబ్బుర పరిచిన వజ్రోత్సవ వేడుకలు

*గార్ల, ఆగస్టు15 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని విశ్వశాంతి విద్యాలయం, నిర్మలాహైస్కూల్, సమతా ప్రవేటు పాఠశాలలో సంబందిత ప్రిన్సిపాల్,లు త్రివర్ణపతాకాలను ఎగురవేసి వందనం సమర్పించి స్వీట్లు పంచిపెట్టారు. 75వసంతాల స్వాతంత్ర్య ధినోత్సవం సందర్భంగా స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో కరస్పాండెంట్ వడ్లమూడి దుర్గాప్రసాద్, బీరవెల్లి సంజీవరెడ్డి, పోలీస్‌సిబ్బంది ముఖ్య అతిధులుగా పాల్గొనగా విద్యార్థులు జాతీయనాయకులు, నాయకురాల వేషధారణలతో స్వతంత్ర భారత ద్విసప్తాహం వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత ప్రిన్సిపాల్ రమేష్ జాతీయజెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. అనంతరం వజ్రోత్సవ వేడుకల ర్యాలీని కరస్పాండెంట్ వడ్లమూడి దుర్గాప్రసాద్ జాతీయజెండాను ఊపి ప్రారంభించారు. ప్రధానపురవీధుల గుండా జాతీయనాయకులు గాంధిజీ, నెహ్రూ, అంబేద్కర్, ఝాన్సిలక్ష్మీబాయి, అల్లూరిసీతారామరాజు, భారతమాత, రాణిరుద్రమదేవి, దేశ్‌ముఖ్, ఇంధిరాగాంధి, తెలంగాణతల్లి, తదితర వేషధారణలో 30మంది బాలబాలికలు పాల్గొని జాతీయజెండాను చేతభూని భారత్‌మాతాకి జై, తదితర నినాదాలు చేస్తు 75వ స్వాతంత్ర్యధినోత్సవ వేడుకలను ప్రదర్శన ర్యాలిగా నిర్వహించి స్వాతంత్ర్యధినోత్సవ ఘట్టాలను గుర్తుచేస్తు అందరిని అబ్బుర పరిచినారు. అనంతరం పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు మునీర్, బాలరాజు, శ్రీనివాస్, ఉపేందర్, రాంబాబు, సధీర్, సుధాకర్, విజయరాజు, రవికృష్ణ, భాస్కర్, రహమతున్నిసా, సంధ్య, షహనాజ్, రేణుక, సమీన, లలిత, విద్యార్థులు, పాల్గొన్నారు.



# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

**నెల్లికుదురు,ఆగష్టు 15,ప్రభాతవార్త**

మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిద గ్రామాల్లో ప్రభుత్వ,ప్రవేట్ సంస్థల్లో సోమవారం 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.స్వాతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకుని స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ యోగీశ్వర్‌రావు, పోలీస్‌స్టేషన్లో ఎస్సై పత్తిపాక జితేందర్, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి ఎర్రబెల్లి మాధవి, మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఈఓ గుగులోతు రామునాయక్,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం, స్థానిక గ్రామపంచాయతీలో సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డి,రైతు వేదికలో అర్‌ఎస్‌ఎస్ మండల కన్వీనర్ కాసం వెంకటేశ్వర్‌రెడ్డి,తెరాస పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి, నెల్లికుదురు పిఏసిఎస్‌లో కాసం లక్ష్మారెడ్డి, ఎర్రబెల్లిగూడెం పిఏసిఎస్‌లో పొనుగోటి దేవేందర్‌రావు, శ్రీరామగిరి పిఏసిఎస్‌లో గుండ వెంకన్నలతోపాటు అయా గ్రామాల్లో గ్రామపంచాయతీ సర్పంచ్‌లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శేషాద్రీ,ఎంఏఓ రవీందర్‌రెడ్డి, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, నెల్లికుదురు ఎంపిటీసి వెన్నాకుల వాణిశ్రీనివాస్, స్థానిక ఉపసర్పంచ్ గుండ్లపెల్లి యాకయ్య, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి రహిమాన్, పలు గ్రామాల ఎంపిటీసిలు, గ్రామ ప్రజలు, యువకులు, వివిద పార్టీల నాయకులతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

**పెద్దవగరలో**

మండల పరిధిలోని పలు గ్రామాలలో సోమవారం 75వ స్వాతంత్ర దినోత్సవం ఘనంగా ప్రజలు జరుపుకున్నారు. గ్రామ సర్పంచులు, విద్యార్థులు, యువజన సంఘాలు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఉత్సహంగా స్వతంత్ర దినోత్సవ సంబురాల్లో పాల్గొన్నారు. అందులో భాగంగా తహాశీల్ధార్ కార్యాలయంలో తహాశీల్ధార్ రమేష్‌బాబు, మండల పరిషత్ కార్యాలయంలో యంపిపి ఈదురు రాజేశ్వరీఐలయ్య, పోలిస్ స్టేషన్‌లో ఏస్సై రియాజ్ పాషాలు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెరాస మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ యువజన సంఘ నాయకులు సంజీవ, వ్యవసాయ రైతు వేదికలో ఏవో కుమార్‌లు జాతీయ జేండాను ఎగురవేశాయి. అంతకుముందు మహాత్మగాంధీతో పాటు నేహ్రూ, అంబేద్కర్, నేతజీల చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో వెణుగోపాల్‌రెడ్డి, పోలిష్ సిబ్బంది,రెవెన్యూ సిబ్బంది, పలు గ్రామాల సంర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు శ్రీరాం సంజయ్, లింగమూర్తి, ముత్తినేని శ్రీనివాస్, మల్లికార్జునచారి, శ్రీను, అనపురం రవి,బానోతు రవీందర్ నాయక్, వెంకన్న నాయక్,భీమా నాయక్, తదితరులు పాల్గోన్నారు.

**విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ**

75వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్సై రియాజ్ పాషా తన స్వంత నిధులతో కస్తూర్బా పాఠశాల విద్యార్థులుకు నోటు పుస్తకాలు,పెన్నులు అందజేశారు.బావోజీ తండా ప్రాధమిక పాఠశాల పిల్లలకు లయన్స్‌క్లబ్ ఆఫ్ తోర్రూర్ టీచర్స్ సెక్రటరి చింతల సురేష్ – మానస దంపతులు ఒకటవ తరగతి నుండి 5వ తరగతి చదువుతున్న ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, వాటర్‌బాటిల్, ప్యాడ్లు, డ్రాయింగ్ కిట్స్,పెన్నులు అందజేశారు.

**నర్సింహులపేటలో**

మండలంలో 75వ స్వాతంత్ర్య దినోత్సవంను పురష్కరించుకుని అన్నిగ్రామాల్లోని ప్రభుత్వ, ప్రవేట్ సంస్థల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి టేకుల సుశీల యాదగిరిరెడ్డి, తహాశీల్దార్ కార్యాలయంలో









తహాశీల్దార్ విజయకుమార్, పోలీస్ స్టేషన్లో ఎస్సై వెంకన్న, స్థానిక సర్పంచ్ వేముల రజితారెడ్డి, పిఏసిఎస్‌లో ఛైర్మెన్ రాముగౌడ్,ఏఓ కార్యాలయంలో ఏఓ రామకృష్ణ,పాఠశాలల్లో ఆయా పాఠశాలల ఎచ్‌ఎంలు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సత్యనారాయణరెడ్డి, వైస్ ఎంపిపి దేవేందర్ నాయక్, సంజీవ రెడ్డి, ఎంపిటీసిలు నాయికి, రాధ, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## గిరిజనుల సంప్రదాయ పండుగే తీజ్



**నెల్లికుదురు,ఆగష్టు 15,ప్రభాతవార్త**

గిరిజనుల కట్టుబొట్టు,సంప్రదాయ నృత్యాలు,గిరిపుత్రుల సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పండుగే తీజ్ పండుగని స్థానిక జడ్పిటీసి ముఖపోతుల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.సోమవారం మండలంలోని బొటిమీది తండాల్లో ఘనంగా తీజ్‌పండుగను నిర్వహించగా,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై ఆయన మాట్లాడుతూ...ప్రతి యేట ఆషాడమాసంలో జరిగే తీజ్ ఉత్సవాలను జరుపుకోవడం,తమకు నచ్చిన వరుడు దొరుకాలని పెళ్ళీడు యువతులు తొమ్మిది రోజులపాటు నవధాన్యాల మొక్కలకు పూజలు చేయడం ఈ పండుగ ప్రత్యేకగా పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఉపసర్పంచ్ షరీఫ్, డాక్టర్ నెహ్రూ, డాక్టర్ కిరణ్, స్థానిక సర్పంచ్ అరుణారామ్‌సింగ్, నల్ల మహేష్, చంద్రారెడ్డి, సేవ్యానాయక్ పాల్గొన్నారు.

## మొక్కలను నాటి రక్షించుకోవాలి

**పిఏసిఎస్ ఛైర్మెన్**



**నెల్లికుదురు, ఆగష్టు 15,ప్రభాతవార్త**

బావితరాలకు ముఖ్యమంత్రి కేసిఆర్ కళలుకన్న హరిత తెలంగాణ,ఆహ్లాదకరమైన వాతవరణము తయారుచేసుకోవాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటి రక్షించుకోవాలని మండలంలోని ఎర్రబెల్లిగూడెం పిఏసిఎస్ ఛైర్మెన్ పొనుగోటి దేవే ందర్‌రావు అన్నారు.సోమవారం మండలంలోని ఎర్రబెల్లిగూడెం గ్రామంలో సొసైటి ఆధ్వర్యంలో 75వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను నిర్వహించుకుని మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో సొసైటి ఉపాధ్యక్షులు ఆకుల యాకలక్ష్మి, ఎంపిటీసి బత్తిని అనీల్‌గౌడ్, సర్పంచ్ బొమ్మెర అశోక్, సొసైటీ డైరెక్టర్లు దేవేందర్‌రెడ్డి, గుగులోతు శ్రీను, నాయకులు భూండ్ల శ్రీను, మంద శ్రీను,సిఈఓ పులి సుభాష్, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లి జన్మదిన వేడుకలు

**రక్తదానం చేసిన వరికోల్ యువత**

**నడికూడ,ప్రభాతవార్త:**

స్తానిక సంస్థల ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో మరియు ఆయన జన్మస్థలం వరికోల్ గ్రామంలో ఘనంగా జరిగాయి. వరికోల్ గ్రామంలో వైస్ ఎంపిపి చందా కుమారస్వామి ఆద్వర్యంలో పలు కార్యక్రమాలు చేపట్టారు.ఆయన 47 వ జన్మదినం సందర్బంగా వరికోల్ గ్రామంలో గ్రామ యువత కార్యకర్తలు రక్త దాన శిబిరం ఏర్పాటు చేసి 47 యూనిట్ల రక్త దానం చేసి రెడ్ క్రాస్ సంస్థ వారికి అందజేశారు.

అలాగే గ్రామంలో అన్నదానం చెట్లు నాటడం కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి మచ్చ అనసూర్య,జెడ్‌పిటిసి కోడెపాక సుమలత,మండల నాయకులు ఎపిటిసి సభ్యులు,టీఆర్ఎస్ నాయకులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులు భహుమతుల అందచేత

**నెల్లికుదురు ,ఆగష్టు 15,ప్రభాతవార్త**

ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ పాఠశాలలో ఇటీవల 10వ తరగతి ఫలితాల్లో మొదటి, రెండవ ర్యాంక్‌లు సాధించిన విద్యార్థులకు సోమవారం స్వాతంత్ర్య దినోత్సవంను పురష్కరించుకుని 1964-69 ఎచ్‌ఎస్‌ఈ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు శాలువా, ప్రైజ్‌మనీతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు విశ్రాంత వ్యవసాయ అధికారి గుండగాని సోమయ్య, ఉపేందర్‌రెడ్డి, ఉప్పలయ్యలు మాట్లాడుతూ... ప్రతి యేట పాఠశాలలో ప్రతిభ కనపర్చిన విద్యార్థులను సత్కరించడం అనవాయితీగా తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఎచ్‌ఎంలు ఖలీద్ ఆహ్మద్, ఉపాద్యాయుల బృందం పాల్గొన్నారు.

## బాప్టిస్టు స్కూల్‌లో స్వాతంత్ర్య వేడుకలు



**నెల్లికుదురు,ఆగష్టు 15,ప్రభాతవార్త**

మండలంలోని తారసింగ్‌బావి వద్దగల బంజరా బాప్టిస్టు స్కూల్‌లో 75వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాన్‌డెంట్ మల్సుర్‌నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం బిడిటి తరుపున ఛైర్మెన్ బావ్‌సింగ్,కార్యదర్శి బిఅర్‌ఎస్ నాయక్, హనుమా నాయక్, ఉపాద్యాయులు పాల్మూర్తి,భీమలు పేద విద్యార్థులకు ఉచిత పుస్తకాలను అందించారు.ఈ కార్యక్రమంలో ఎచ్‌ఎం నగేష్,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీవిద్యార్థి సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ ర్యాలీ



**నయీమ్ నగర్, ఆగష్టు 15, ప్రభాతవార్త:**

బీసీ విద్యార్థిసంఘం ఆధ్వర్యంలో 76వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లోభాగంగా ఆజాదిక అమృత్ మహోత్సవ హర్‌గర్ తీరంగా కార్యక్రమంలో భాగంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వరంగల్ ఉమ్మడి జిల్లా విద్యార్థి సంఘం అధ్యక్షులు డాక్టర్ నాగరాజు పటేల్ మాట్లాడుతూ దేశంకోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను గుర్తుచేస్తూ అమరవీరుల ఆశయాలను సాధించే దిశగా దేశప్రజలు ప్రభుత్వాలు ముందుకు పోవాలని, మనదేశానికి స్వాతంత్రం వచ్చి 75సంవత్సరాలు అవుతున్నా ఈనాటికి మనదేశంలో అవినీతి, అక్రమాలు ఆత్మహత్యలు, పేదరికం, నిరుద్యోగ నిర్మూలన చేయలేక పోతున్న ప్రభుత్వాలు రాజకీయ నాయకులు వ్యక్తిగత సంపదలను కూడగట్టుకోవడంలో ముందుకు పోతున్నారు తప్పితే దేశప్రజల రాష్ట్ర ప్రజల కోసం పనిచేయడం లేదని విమర్శించారు.

కార్యక్రమంలో విద్యార్థిసంఘం నాయకులు డాక్టర్ ఉమాశంకర్, అరగంటి నాగరాజు, నూనె పూర్ణచందర్, శివ, సందీప్, కొమురయ్య, బక్కెర ప్రవీన్,ఎడేల్లి రవీందర్ పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

*గూడూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త*

భారత స్వాతంత్ర్య వ జ్రోత్సవాల వేడుకల నేపథ్యంలో సోమవారం మండలంలో స్వాతంత్ర్య దినోత ్సవ సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గూడూరు మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాలలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల ప్రాంగణాల్లో జాతీయ జెండాలను ఎగురవేసారు. వారం రోజుల నుండే మండలంలో జాతీయ పం డుగ వాతావరణం నెలకొని ఉండగా సోమవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని మరింత ఘనంగా జరుపుకున్నారు. గూడూరు గ్రామపంచాయతీలో సర్పంచ్ రమేష్‌నాయక్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి సుజాత, తహసిల్ కార్యాలయంలో తహసిల్దార్ అశోక్‌కుమార్, పిఆర్ ఇంజనీరింగ్ కార్యాలయం వద్ద డిఇఇ రాజలింగం, వ్యవసాయ కార్యాలయంలో ఎఓ రాకేష్, అటవీ కార్యాలయంలో డిఆర్ఓ శ్రీనివాసన్, పోలీస్‌స్టేషన్ వద్ద సిఐ యాసిన్, పిఎసిఎస్ వద్ద చైర్మన్ చల్ల లింగారెడ్డి, ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ నిలోఫర్‌అజ్మీలు జాతీయ జెండాలను ఎగురవేసారు. అదేవిధంగా టిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర య్యంలో కూడా ఆయా పార్టీల అధ్యక్షులు జాతీయజెండాలను ఎగురవేసారు. మండల కేంద్రంలో జరిగిన జెండావందన కార్యక్రమంలో జెడ్పీకోఆప్షన్ సభ్యుడు కాసిం, ఎంపిటిసిలు కత్తి స్వామి, రాధిక, ఎంపిడిఓ విజయలక్ష్మి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, ఎస్ఐ సతీష్, డిటి



# పెంకుటిల్లు దగ్ధం

*గూడూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త*

మండలంలోని బొల్లెపెల్లి ఎస్టీ కాలనీలో చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంలో ఓ గిరిజన మహిళకు చెందిన పెంకుటిల్లు దగ్ధమైన సంఘటన సోమవారం జరిగింది. విద్యుత్ షాక్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం సంభవించినట్లు కాలనీ వాసులు తెలిపారు. వితంతు మహిళ వాసం దర్గమ్మ శనివారం ఎప్పటిలాగే పొలం పనులకు వెళ్లగా ఆమె కుమారుడు పాఠశాలకు వెళ్లాడని, ఇంట్లో ఎవరులేని సమయంలో ఈ అగ్నిప్రమాదం సంభవించి ఇంట్లోనుండి మంటలు లేచాయని, చుట్టుపక్కల పొలాల్లో పని చేసుకుంటున్నవారు చూసి పరిగెత్తుకొని వచ్చి మంటలను చల్లార్చే ప్రయత్నం చేసినప్పటికీ అప్పటికే ఇల్లు పూర్తిగా దగ్ధమైందని తెలిపారు. ఈ సంఘటనలో ఇంట్లో బియ్యం, వంట పాత్రలతో పాటు కొంత నగదు, కాళ్ల వెండిపట్టీలు కాలిపోయాయని, ఆ కుంటుంబం కట్టుబట్టలతో మిగిలిపోయిందని కాలనీ వాసులు తెలిపారు. జరిగిన సంఘటనపై రెవెన్యూ అధికారులకు సమాచారమిచ్చినట్టు మాజీ ఎంపిటిసి వీరస్వామి తెలిపారు.



# ముప్పయ్యేళ్ల తర్వాత జాతీయజెండా ఎగురవేత

*గూడూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త*

గూడూరులోని సబ్‌ట్రెజరీ కార్యాలయ భవనం ముందు ముప్పయే ్యళ్ల తర్వాత తొలిసారిగా సోమవారం అధికారులు జాతీయజెండాను ఎగురవేసారు. తహసిల్ కార్యాలయంతో పాటు ఈ సబ్‌ట్రెజరీ కార్యాలయం కూడా ఒకే ప్రాంగణంలో ఉన్న కారణంగా ఎస్టీఓ భవనం ప్రారంభించిననాటి నుండే ఆ భవనం ముందు ట్రెజరీ అధికారులు జెండా ఎగురవేయకుండా తహసిల్ కార్యాలయం వద్ద జరిగే కార్యక్రమానికి హాజరయ్యేవారు. అయితే ఈసారి వజ్రోత్సవ వేడుకల నేపథ్యంలో ఎలాగైన స్వాతంత్ర్య దినోత్సవం రోజు జాతీయ జెండా ఎగురవేయాలని నిర్ణయించిన అధికారులు అందుకు తగిన ఏర్పాట్లు చేసుకోగా ఎస్టీఓ మహ్మద్ రఫీ జాతీయ పతాకాన్ని ఎగురవేసారు. బాలబాలికలకు నోటు బుక్కులు, మిఠాయిలు పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఎస్టీవో మాట్లాడుతూ తమ కార్యాలయం ముందు జాతీయ జెండాను ఎగురవేసుకోవడం తమకు ఎంతో ఆనందంగా ఉందని, ఇక నుండి ప్రతి సంవత్సరం రిపబ్లిక్‌డే, ఇండిపెండెన్స్‌డే సందర్భగా జాతీయపతాకాన్ని ఎగురవేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అకౌంటెంట్లు చొక్కారావు, రహీమున్నీసాబేగం, సందీప్ పాల్గొన్నారు.



# ఏజెన్సీలో జాతీయజెండా రెపరెపలు

*గంగారం, ఆగస్టు 15, ప్రభాతవార్త*

ఏజెన్సీలోని గంగారం మండలంలో సోమవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి సువర్ణపాక సరోజన, తహసిల్ కార్యాలయం వద్ద తహసిల్దార్ సూర్యనారాయణ, కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు జాతీయ పతాకాలను ఎగురవేసారు. ఈ వేడుకల్లో జెడ్పీటీసి ఈసం రమ, వైస్ ఎంపిపి ముడిగ వీరభద్రపొత్తయ్య, ఎంపిడిఓ పులి వెంకటేశ్వర్లు, కోఆప్షన్ సభ్యుడు ఎస్‌కె సాయద్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఈసం నర్సక్క, ఎస్టీసెల్ భూక్య బాలు, ఉపసర్పంచ్ సారయ్య, సమ్మక్క, సాంబయ్య, సమ్మయ్య, కృష్ణ, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



# అటవీక్షేత్రాధికారికి ఉత్తమ సేవా అవార్డు

*గూడూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త*

విధి నిర్వహణలో క్రమశిక్షణ పాటించడంతో పాటు ఉత్తమ సేవలు అందించిన క్రమంలో గూడూరు అటవీక్షే త్రాధికారి సురేష్ ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్నారు. భారత స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం స్వతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిసిఎఫ్ భీమానాయక్ చేతుల మీదుగా ఆయన ప్రశంసాపత్రం అందుకున్నారు. ఎఫ్ఆర్వోకు అవార్డు రావడం పట్ల రేంజ్‌లో పని చేస్తున్న అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేసారు.



# గంగారం ఎఫ్ఆర్వోకు రాష్ట్రస్థాయి అవార్డు

*గంగారం, ఆగస్టు 15, ప్రభాతవార్త*

గంగారం అటవీ క్షేత్రాధికారి చలపతిరావు రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఈమేరకు సోమవారం సా ్వతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర అటవీ శాఖ ఉన్నతాధికారుల చేతుల మీదుగా ఆయన ఈ అవార్డు అందుకున్నారు. అవార్డు అందుకున్న చలపతిరావును పలువురు ప్రశంసించారు.




# ఘనంగా 75వ స్వాతంత్ర్య వేడుకలు

*కొత్తగూడ ఆగస్టు 15 ప్రభాతవార్త*

మండలంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో, పాఠశాలలో, గ్రామపంచాయితీలలో 75వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. ముందుగా తహాశీల్దార్



కార్యాలయంలో పోలీసు కవాత్‌తో తహాశీల్దార్ చందా నరేష్ జెండాను ఎగురవేసి విద్యార్థులతో జాతీయ గీతాలాపన చేశారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్సై నగేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సరోజ, ఎంఈవో కార్యాలయంలో శ్రీదేవి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ విజయరూప్‌సింగ్, గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం ఈసం సురేందర్‌రావు, జూనియర్ కాలేజితో వెంకటేష్, గిరిజన బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్ఎం రాజమ్మ, గ్రంధాలయంలో ఎండీ సర్వర్, వి రమేష్, ఏటీడబ్ల్యూ కార్యాలయంలో భాస్కర్, విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఏఈ కుమార్, పశువైద్య కార్యాలయంలో డాక్టర్ శ్రీకాంత్, గ్రామపంచాయితీలో మల్లెల రణధీర్, బాలుర ఎస్ఎంఎస్‌లో వార్డెన్ వివేకనందా, బాలిక వసతిగృహంలో వార్డెన్ మల్లెల భాగ్యలక్ష్మి, టీఆర్ఎస్ నాయకులు బియ్యాల జనార్ధన్ విగ్రహం వద్ద మండల నాయకులు కొమ్మణబోయిన వేణు, బీజేపి గెద్దవద్ద మండల నాయకులు మునీందర్, కాంగ్రెస్ పార్టీ స్థలంలో మండల నాయకులు వజ్జ సారయ్య, ఆటోస్టాండ్ వద్ద ఆరో డ్రైవర్లు గణేష్, స్వామి, రాజన్న, సన్‌రైస్ ఇంగ్లీస్ మీడియం పాఠశాలలో హెచ్ఎం శ్రీనివాస్, మండలంలోని 24 గ్రామపంచాయితీలో సర్పంచ్‌లు, ప్రతి ఇంటిపై జాతీయ జెండాలను ఎగురవేసి జాతీయ గీతాన్ని గానం చేశారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

*చిన్నగూడూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త:*

భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపి వల్లూరి పద్మ, తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ రామకృష్ణ వరప్రసాద్, పోలీస్ స్టేషన్లో ఎస్సై బి. రవికుమార్ సోమవారం జాతీయ పతాకాలను ఎగురవేశారు. అలాగే జయ్యారం గ్రామంలో గ్రామ పంచాయితీ కార్యాలయ ఆవరణలో చెవుల రాధాముత్తయ్యతో పాటు మండల కేంద్రంలోని చిన్నగూడూరు గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ కొమ్ము మల్లయ్య, వివిధ గ్రామాల సర్పంచులు స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తిని కొనసాగిద్దాం

- మంత్రి సత్యవతి రాథోడ్
- ఎన్టీఆర్ స్టేడియంలో జాతీయ పతాకావిష్కరణ
- కన్నుల పండుగగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





ప్రభాతవార్త ప్రతినిధి, మహబూబాబాద్: స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తిని కొనసాగిస్తూ వారి ఆశయ బాటల్లో జిల్లా ప్రగతి ప్రయాణం కొనసాగించాలని రాష్ట్ర గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖామంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో భారత స్వతంత్ర వేడుకల సందర్భంగా ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ కె. శశాంక, ఎస్పీ శరత్‌చంద్ర పవార్, జెడ్పీ చైర్‌పర్సన్ ఆంగోతు బిందుతో కలిసి జాతీయ పతాకాన్ని మంత్రి సత్యవతి రాథోడ్ ఎగురవేశారు. అలాగే పోలీస్ శాఖ పరేడ్ కమాండర్ నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ జిల్లాలో నలుదిశల అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, పల్లెలు, పట్టణాలు, పచ్చదనం, జలకళతో విరజిల్లుతుందని నూతన లబ్దిదారులకు ఆసరా ఫించన్లు అందించడం జరుగుతుందన్నారు. జిల్లా అభివృద్ధిలో ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టి కృషితో నూతనంగా ఏర్పాటుచేసుకున్న జిల్లాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. స్వాతంత్ర్యం పొంది 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం స్వతంత్ర భారత వజ్రోత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించడం జరిగిందని యావత్ ప్రజలు స్వాతంత్ర్య పోరాట యోధులను స్మరిస్తూ వారి స్ఫూర్తితో ప్రగతి ప్రయాణం కొనసాగించాలన్నారు. కొత్తతరం వారికి స్వతంత్ర పోరాట ఘటనలు తెలియచేయాలని దేశభక్తి, జాతీయ సమైక్యత భావాలు పెంపొందించు కోవాలన్నారు. ఇప్పటికే జిల్లాలో ప్రభుత్వ వైద్య నర్సింగ్ కళాశాల మంజూరు చేసుకోవడం జరిగిందని, 100 పడకల జిల్లా ఆసుపత్రిని 330 పడకల ప్రభుత్వాసుపత్రిగా చేసుకోవడం జరిగిందని, నూతనంగా ప్రభుత్వ వైద్యశాలకు 40 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. అలాగే వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన దేశభక్తి పాటలతో పాటు, నృత్యప్రదర్శనలు తిలకించి, జిల్లాలో వివిధ శాఖలలో విధులు నిర్వహిస్తున్న ఉత్తమ అధికారులకు ప్రశంసా పత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రామోహన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్, ఎం. డేవిడ్, అదనపు ఎస్పీ యోగేష్ గౌతమ్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, ఆర్డీవో కొమురయ్య, డిఎస్పీలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవంలో అపశృతి

### వందనానికి అగౌరవం

పరకాల, ఆగస్టు 15, ప్రభాతవార్త



అజాదికా అమృత్ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించుకున్న 75 వసంతాల స్వాతంత్ర్య దినోత్సవంలో అపశృతి చోటు చేసుకుంది. జెండా వందనానికి కనీస మర్యాద పాటించాల్సి ఉండగా అగౌరవ పర్చిన సంఘటన పరకాలలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం జరిగింది. క్యాంపు ఆఫీసులో త్రివర్ణ పతాకావిష్కరణకు సర్వం సిద్ధం చేశారు. ఈ ఆవిష్కరణకు అతిథి ఎమ్మెల్యేనే కావడం విశేషం. జెండాను ఆవిష్కరించడానికి వచ్చిన ఎమ్మెల్యే నేరుగా పతాక గద్దెకు చేరుకొని తాను ధరించిన పాదరక్షలు విడవకుండా జాతీయ జెండా తిరంగను ఎగురవేశారు.ఇది మన ప్రజాప్రతినిధులు 75 వసంతాల స్వాతంత్ర్యానికి ఇచ్చిన గౌరవమా? తీవ్రంగా విమర్శిస్తున్నారు. కనీసం జెండా వందనంలో కనీస మర్యాద కూడా ఇవ్వకుండా వ్యవహరించడం దేనికి నిదర్శనమంటూ పరకాలలో చర్చనీయాంశంగా మారింది. అంతేగాకుండా పరకాల పట్టణంలోని అమరవీరుల మైదానంలో ప్రథమ స్వాతంత్ర్య యోధుడు తొలి సత్యాగ్రహి సూరాబు చందర్‌రావు చిత్రపటం ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాదరక్షలు ధరించే ఉండడం గమనార్హం. దీనిపట్ల సమరయోధులు చర్చించుకోవడం ప్రధానంగా మారింది.

## పతాకావిష్కరణలో అపశృతి

లింగాలఘణపురం, ఆగస్టు15, ప్రభాతవార్త:



లింగాలఘణపురం మండల ఎమ్మార్వో కార్యాలయం ఆవరణలో అపశృతి చోటు చేసుకుంది. జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న డిటీ పవన్‌కిరణ్ నిర్లక్ష్యం వల్ల జాతీయ పతాకం కిందపడిపోయింది. తిరిగి మరోసారి ప్రయత్నించినా ఎగరకపోవడంతో మూడోసారి జెండాను ఎత్తి ఎగురవేయడంతో స్థానికులు ప్రజాప్రతినిధులు, ప్రజలు విస్తుపోయారు.



## మౌలిక సౌకర్యాలు కల్పించడం కనీస బాధ్యత

వరంగల్ కలెక్టరేట్, ఆగష్టు 15, ప్రభాతవార్త

కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలు ఎలాంటి ఇబ్బంది లేకుండా కూర్చునేందుకు ఏర్పాటు చేసిన ఓపెన్ హాల్‌ని సోమవారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ పనుల నిమిత్తం కలెక్టర్‌కు వచ్చే ప్రజలు ఎండాకాలంలో వానాకాలంలో కూర్చోవ డానికి బాధపడుతున్నారని వారికి కూర్చోవడానికి బాధపడుతున్నారని వారికి కూర్చోవడానికి ఒక వసతి కల్పించే ఉద్దేశంతో ఓపెన్ హాల్‌ను నిర్మించామని కలెక్టర్ తెలిపారు. ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాని కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ విశ్వనారాయణ, వివిధ సెక్షన్‌లకు చెందిన సూపరింటెండెంట్‌లు పాల్గొన్నారు.

## పాదయాత్ర ఎందుకు చేస్తున్నావ్ బండి సంజయ్

### మంత్రి దయాకర్‌రావు

జనగామ, ఆగస్టు15, ప్రభాతవార్త: ఉమ్మడి వరంగల్‌జిల్లాలో బీజేపీ స్టేట్ చీఫ్, కరీంనగర్ ఎంపి బండిసంజయ్ ఏం అభివృద్ధి పనులు చేశారని పాదయాత్ర చేస్తున్నారని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రశ్నించారు. సోమవారం జనగామ జిల్లాలోని యశ్వంతాపూర్‌లో మంత్రి విలేకరులతో మాట్లాడారు. అసలు బీజేపీ ఉమ్మడి జిల్లాకు ఏ ముఖం పెట్టుకుని వస్తున్నారని నిలదీశారు. ఏపీ విభజన చట్టం హామీల్లో వరంగల్‌కు రావాల్సిన రైల్వేకోచ్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీకి కేంద్రం తీవ్ర అన్యాయం చేసిందని మండిపడ్డారు. బండి సంజయ్ పాదయాత్ర సక్సెస్ కావాలని కోరుకుంటున్నానని, కానీ సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి విషయంలో ప్రజలను అడిగి వాస్తవాలు తెలుసుకోవాలని సూచించారు. కేసీఆర్ ఏం చేశారనే దానిపై ప్రజలకు అర్థమయ్యేలా వాస్తవాలు వివరించాలని, లేకుంటే బండి సంజయ్ పాదయాత్రను అడ్డుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, జడ్పీ చైర్మన్ సంపత్‌రెడ్డి, జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పోకల శివకుమార్, బండపద్మ యాదగిరిరెడ్డి, గుర్రం భూలక్ష్మీ పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



- పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీ



మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 15, ప్రభాతవార్త: భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండాను జిల్లా కలెక్టర్ కె. శశాంక ఆవిష్కరించారు. అలాగే జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలంతా ఐకమత్యంతో దేశ భవిష్యత్తు కోసం ముందుకు సాగాలని కోరారు. జిల్లా కేంద్రంలోని వివిధ జిల్లా స్థాయి ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎం డేవిడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో జెండాను ఆవిష్కరించిన అదనపు కలెక్టర్ శ్రీవాత్సవ కోట

వరంగల్ కలెక్టరేట్, ఆగష్టు 15, ప్రభాతవార్త

75వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో అదనపు జిల్లా కలెక్టర్ శ్రీ వాత్సవ కోట జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుల స్ఫూర్తితో వజ్రోత్సవ వేడుకలు విజయవంతం చేయాలని ఆగస్ట్ 8నుంచి 22వరకు జరిగే అన్ని కార్యక్రమాల్లో ఖచ్చితంగా ప్రజలంతా భాగస్వాములు కావాలని ప్రతి ఇంటింటా వాడవాడాలా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ జెండాలను సగర్వంగా ఎగరవేయాలని, స్వతంత్ర భారత ఉద్యమ స్ఫూర్తిని ప్రజలకు తెలియజేయాలి ఆనాటి ఉద్యమ నేపథ్యం భావి తరాలకు అర్థంచేసే విధంగా ఘనంగా వజ్రోత్సవాలు నిర్వహించాలని, 16న సామూహిక స్వతంత్ర జాతీయ గీతాలాలపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, గాంధీజీ ఆశయాలను మనమంతా ఆచరించాలని ప్రజాస్వామ్యాన్ని పరిఢవిల్లేలా చేయాలని, దేశం మొత్తం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచేలా మనమంతా కృషి చేయాలని అన్నారు.

## అసౌకర్యాల నడుమ వేడుకలు

జనగామ, ఆగస్టు15, ప్రభాతవార్త:



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో 76వ స్వాతంత్ర స్వర్ణోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం పంద్రాగస్టు వేడుకలను పురస్కరించుకుని జనగామ జిల్లాకేంద్రంలోని మినీస్టేడియంలో జరిగిన వేడుకలు నామమాత్రంగా జరిగాయి. మినీస్టేడియంలో సౌకర్యాల లేమితో చిన్నపాటి వర్షానికి బురదమయంగా మారడంతో అధికారులు అతిథులు విద్యార్థులు బురదలో నిలబడి జాతీయగీతాన్ని ఆలపించారు. అలాగే వివిధ సంస్కృత కార్యక్రమాలను చేయడానికి వచ్చిన విద్యార్థులు సైతం వర్షంలోనే కార్యక్రమాలు చేపట్టారు. దీంతో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులు సరైన సౌకర్యాలు కల్పించకపోవడం బాధాకరమని వాపోయారు.

# దేశాన్ని సమైక్యంగా ఉంచేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలి

### - కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్

*మహబూబాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:*
దేశాన్ని సమైక్యంగా ఉంచేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త నిరంతరం కృషి చేయాలని కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని నర్సంపేట బైపాస్ రోడ్డు గుమ్ముడూరు ప్రాంతంలో ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గుగులోతు వెంకట్ నాయక్ ఆధ్వర్యంలో 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బలరాం నాయక్ మాట్లాడుతూ ఎంతోమంది మహనీయులు ప్రాణాలను త్యాగం చేసి ఆనాడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడం జరిగిందన్నారు. మతతత్వ, ప్రాంతీయ శక్తుల నుండి దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని, రాజ్యాంగాన్ని మార్చాలన్న చీకటి శక్తులను ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి తేజావత్ బెల్లయ్య నాయక్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నునావత్ రాధ, మాజీ జెడ్పీటీసీలు జిన్నారెడ్డి పద్మజా వెంకటేశ్వర్లు, హెచ్ వెంకటేశ్వర్లు, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు రియాజ్ అన్సారీ, ఎండీ అరుణ్, రాంచంద్రు, ఎంపీటీసి మోహన్ జీ, లక్ష్మి, విజయ, అరుణ్ నాయక్, బోడ రవి, సీతారాములు, తదితరులు ఉన్నారు.

**కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో**
జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, డా॥ మురళీ నాయక్, దస్రు నాయక్, సత్యమనోరమ, చుక్కల ఉదయ్ చందర్, ప్రసాద్, పోతురాజు రాజు, జగన్, శ్రీనివాస్, కమలేందర్, విజయలక్ష్మి, స్వర్ణలత, ఉన్నారు.



## ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్న భూమిని లాక్కుంటున్నారు

### - అంబేద్కర్ సాక్షిగా ఆందోళన చేపట్టిన భూ బాధితులు

*మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 15, ప్రభాతవార్త:*
గత కొన్ని సంవత్సరాల క్రితం గత ప్రభుత్వం స్వాతంత్ర సమరయోధులైన గంగుల వెంకటయ్యకు మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గుమ్ముడూరు ప్రాంతంలో సర్వే నెం.287/43లో సుమారు య.4.30 గుంటల భూమి కేటాయించగా పట్టా కూడా ఇవ్వడం జరిగిందన్నారు. సదరు భూమిని నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న క్రమంలో ఇప్పుడు ఈ ప్రభుత్వం అధికారులతో అభివృద్ధి పేరుతో లాక్కుంటుందని, దానికి నిరసనగా సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు స్వాతంత్ర్య సమర యోధులు గంగుల వెంకటయ్య, భార్య శాంభవితో పాటు కుటుంబ సభ్యులు నిరసనకు దిగారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 1957లో అప్పటి ప్రభుత్వం మాకు భూమి ఇస్తే దౌర్జన్యంగా లాక్కోవటవేంమిటని, అందుకు అధికారులు స్పందించి న్యాయం చేయాలని వేడుకున్నారు.



## ఉత్తమ సేవలకు ప్రశంసా సత్కారం

*కేసముద్రం, ఆగస్టు 15, ప్రభాతవార్త:*
స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లాలో ఆయా రంగాలలో పనిచేస్తున్నటువంటి ఉత్తమ అధికారులను కలెక్టర్ కె. శశాంక సోమవారం ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఇనుగుర్తి గ్రామానికి చెందిన దార్ల భాస్కర్ మహబూబాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిగా అత్యుత్తమ ప్రతిభ కనబర్చినందుకు గాను జిల్లాలో ఉన్న అన్ని యూనిట్లకు సంబంధించిన అధికారులలో ఉత్తమ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిగా కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగంలో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్‌కు ఈసం నారాయణ సిఫార్సు చేయగా 76వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే శంకర్ నాయక్, ఎంపీ మాలోత్ కవిత, అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ శరత్‌చంద్ర పవార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందచేశారు. కేసముద్రం పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న సత్యనారాయణ ఉత్తమ సేవలు అందించినందుకు గాను అవార్డు తీసుకోవడం జరిగింది.



## ఇంటింటిపై రెపరెపలాడిన మువ్వన్నెల జెండాలతో అంబరానంటిన స్వాతంత్ర్య సంబరాలు

*గార్ల, ఆగష్టు15 ప్రభాతవార్త:*
మండలంలోని అన్నిగ్రామాలలో ఇంటింటిపై, వాడవాడలలో రెపరెలాడిన మువ్వన్నెల జెండాలతో స్వతంత్ర భారత ద్విసప్తాహ వజ్రోత్సవ వేడుకలు అంబరానంటాయి. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75సంవత్సరాల సందర్భంగా సోమవారం మండలంలోని 20గ్రామపంచాయితీలలో ఆయా పంచాయితీల సర్పంచ్‌లు, పాలకమండలి సభ్యులు, కార్యదర్శులు సిబ్బంది, గ్రామపెద్దలతో కలిసి త్రివర్ణపతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించి స్వీట్లు పంచిపెట్టి వజ్రోత్సవ వేడుకలను ఏన్నడులేని విధంగా ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో రక్షకభట నిలయంలో ఎస్సై బాణోత్ వెంకన్న పోలీస్‌సిబ్బందితో కలిసి త్రివర్ణపతాకాన్ని ఎగురవేసి వందనంసమర్పించారు. మేజర్‌గ్రామపంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ అజ్మీర బన్సిలాల్. సివిల్‌ఆసుపత్రిలో డా.రాణాప్రతాప్, సొసైటీ కార్యాలయంలో చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, వ్యవసాయకార్యాలయంలో ఎఓ కావటి రామారావు, మండలపరిషత్‌కార్యలయంలో ఎంపిపి మూడ్ శివాజీ చౌహన్ అధికారులతో, తహశీల్దార్‌కార్యాలయంలో ఈ.రాము, విద్యుత్‌సబ్‌స్టేషన్ కార్యాలయంలో ఏఈ మాటేటి కుమారస్వామి, విద్యావనరులు, ఐకేపి, స్త్రీసంక్షేమ నిలయం, పశువుల అసుపత్రిలో సంబందిత అధికారులు, ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్, ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలో ప్రధానోపాద్యాయులు, ప్రిన్సిపాల్,లు, ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాల్లో సంబందిత అధికారులు, వివిద పార్టి కార్యాలయాల్లో సంబందిత నాయకులు, గిరిజన బాలికల ఆశ్రమపాఠశాలలో ప్రధానోపాద్యాయురాలు కోటేశ్వరీ, కస్తూరిబాగాంధి పాఠశాలలో ప్రత్యేక అధికారిణి లలితాలీల, బిసి బాలికల హస్టల్, ఎస్సిబాల, బాలికల హస్టల్‌లలో, బ్యాంకులు, తపాలకార్యాలయంలో, తదితర అన్ని కార్యాలయాలల్లో ఘనంగా త్రివర్ణపతాకాలను ఎగురవేసి వందనం సమర్పించి 75వ స్వాతంత్ర్య ధినోత్సవ వేడుకలను సంబరంగా జరుపుకుని స్వీట్లు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మి, మండల కోఆప్షన్ సభ్యులు ఖదీర్‌బాబా, సొసైటి వైస్‌చైర్మన్, తెరాస మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, ఎంపిటీసిలు, సర్పంచులు, ఎంపిడిఓ రవీందర్, మండల అధికారులు, అన్నికార్యాలయాల అధికారులు, సిబ్బంది, వివిద రాజకీయపార్టినాయకులు తదితరులున్నారు.



## ప్రోత్సహక బహుమతులు అందించిన దాతలు

*గార్ల, ఆగష్టు15 ప్రభాతవార్త:*
క్రమశిక్షణతో పాఠశాలలో చదువుకొని వార్షికపరీక్షలలో పాఠశాల టాపర్‌గా నిలిచిన విద్యార్థులకు దాత నగదు బహుమతిగా అందజేసి విద్యార్థులను



ప్రోత్సహించారు. సోమవారం 75వ స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా ముల్కనూరు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ప్రధానోపాద్యాయులు రంగా వెంకట్రావ్ జాతీయజెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముల్కనూరు పంచాయితీ ఉపసర్పంచ్ సయ్యద్ సలీం తన కుమారులు సయ్యద్ ముజిబ్‌పాష, యాకూబ్‌పాష,ల స్మారకంగా 10వ తరగతి వార్షిక పరీక్షలో ప్రధమస్థానంలో నిలిచిన జనిగల వేణుసాయికి 1200రూ. ద్వితీయస్థానంలో నిలిచిన దాసరి శ్రీజకు 800రూ.లు నగదు బహుమతిగా అందించి అభినందించి ప్రోత్సహించారు. పాఠశాల గణిత ఉపాద్యాయుడు కె.రాజు ప్రధమస్థానంలో నిలిచిన జనిగల వేణుసాయికి 1116 నగదు బహుతి అందించారు. భవిష్యత్‌లో ఉన్నతస్థాయికి ఎదగాలని ఈసందర్భంగా విద్యార్థులను కోరారు. ఈకార్యక్రమంలో ఉపాద్యాయులు, విద్యార్థులు, తదితరులున్నారు.

## రెడ్‌స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆద్వర్యంలో బహుమతులు

*గార్ల, ఆగషు15 ప్రభాతవార్త:*
75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సోమవారం మండల పరిధి తిర్లాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో రెడ్‌స్టార్ బ్లడ్ క్లబ్ ఆద్వర్యంలో విద్యార్థులకు బహు తులు అందజేశారు. పాఠశాల ప్రధానోపాద్యాయులు నాగేశ్వరావు అద్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డోనర్‌క్లబ్ సభ్యులు, పాఠశాల చైర్మన్ భూక్య శివకృష్ణ విద్యార్థులకు బహుమతులు అ ఒదించి ప్రతి ఒక్కరు దేశం పట్ల గౌరవం, దేశభక్తిని కలిగి ఉండాలని, గురువులను, పెద్దలను గౌరవి ఒచాలని, క్రమశిక్షణతో మెలుగుతు విద్యన భ్యసించాలని కోరారు. ప్రతి యువత రక్తదానం చేసి మరోకరికి ప్రాణం పోయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు, ఉపాద్యాయులు నాగేశ్వరావు, రాములు, విద్యార్థులు, తెదితరులున్నారు.



## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

*కురవి, ఆగస్టు 15, ప్రభాతవార్త:*
మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఇమ్మాన్యుయల్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అదేవిధంగా ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సరస్వతి,



గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ నూతక్కి పద్మానర్సింహారావు, మైనార్టీ గురుకులంలో ప్రిన్సిపల్ పుష్పజా రెడ్డితో పాటు మండలంలో పలు గ్రామాల్లో జాతీయ పతాకాలు ఎగురవేశారు. ఈ సందర్భంగా మైనార్టీ గురుకులంలో సాంస్కృతిక పోటీలు నిర్వహించి స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో విద్యార్థులు అలరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో పద్మ, ఎంపీటీసి చిన్నం భాస్కర్, అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## తివర్ణ పార్కు ప్రారంభం

*మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 15, ప్రభాతవార్త:*
జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో కంకరబోర్డు, ఇందిరా గాంధీ మైదానంలో మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన త్రివర్ణ పార్కును సోమవారం ఎంపీ మాలోతు కవిత, ఎమ్మెల్యే శంకర్ నాయక్‌లు ప్రారంభించి నామకరణం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్కు స్థలంతో పాటు ఇంత అభివృద్ధి కావటానికి కృషి చేసిన సిపిఐ పార్టీ ఫ్లోర్ లీడర్ బి. అజయ్ కృషి ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, కమీషనర్ ప్రసన్నరాణి, వార్డు కౌన్సిలర్ ధర్మన్న నీరజ, సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారథి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.